# తెలుగురాష్ట్రం

తెలుగు దినపత్రిక

APTEL/2016/66202

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 87 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 18 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 87 18-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ..

- పరిశీలించిన సీఎం చంద్రబాబు



**కర్నూలు:** సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

6 వేల పోస్ట్‌లు .. 5.50 లక్షల దరఖాస్తులు

### ముగిసిన ఎపి డీఎస్సీ

# దరఖాస్తుల గడువు

- కర్నూలు జిల్లా నుంచి అత్యధికంగా 40 వేల దరఖాస్తులు
- కడప నుంచి అత్యల్పంగా 15,812 అభ్యర్థులు
- మే 20 నుంచి మాక్ టెస్ట్ లు
- మే 30 వ తేదిన హాల్ టికెట్లు విడుదల
- జూన్ ఆరో తేది నుంచి జులై ఆరో తేది వరకు పరీక్షలు




**అమరావతి మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీలో మెగా డీఎస్సీ-2025కి సంబంధించి ఓ అంకం పూర్తి అయ్యింది. దరఖాస్తుల గడువు ముగిసింది. అన్ని పోస్టులకు కలిపి దాదాపు 5,67,417 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు వెల్లడించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా అత్యధికంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. హాల్ టికెట్లు మే 30న విడుదల కానున్నాయి. హాల్ టికెట్లు విడుదలకు సంబంధించి తెర వెనుక ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల

- తరువాయి 2లో..



### పాక్ పై దౌత్య యుద్ధానికి

# సిద్ధమైన భారత్..

### అఖిలపక్షం ఏర్పాటు

**అమరావతి మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి, సరిహద్దు వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతల క్రమంలో పాకిస్తాన్ పై భారత్.. దౌత్య యుద్ధానికి సిద్ధమైంది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచ దేశాలకు వివరించడానికి కేంద్ర ప్రభుత్వం.. అఖిలపక్షం ఏర్పాటు చేసి.. ఆ బృందాన్ని భాగస్వామ్య దేశాలకు పంపనుంది. ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ దాడి తర్వాత భారత్.. సరిహద్దు ఉగ్రవాదంపై నిరంతర పోరాటాన్ని తెలియజేసేందుకు మే నెల చివరిలో కేంద్ర ప్రభుత్వం ఏడుగురు అఖిలపక్ష ప్రతినిధులను

- తరువాయి 2లో..

# నేడు నింగిలోకి రీశాట్ 1 ఉపగ్రహం

### షార్‌లో కౌంట్ డౌన్ స్టార్ట్..



శ్రీహరికోట - దేశ సరిహద్దుల్లో నిఘా సామర్థ్యాన్ని పెంచి, దేశ భద్రతను పటిష్ఠం చేసే అత్యాధునిక రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహం రీశాట్-1బీ ప్రయోగానికి ఇస్రో సర్వం సిద్ధం చేసింది. పీఎస్ఎల్వీ-సీ61 ద్వారా ఈఓఎస్-09 (రీశాట్-1బీ) ఉపగ్రహాన్ని కక్ష్యలోకి మోసుకెళ్లనుంది. ప్రయోగానికి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సుదీర్ఘంగా సమీక్ష జరిగింది. జనవరిలో రోదసిలోకి పంపిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం సాంకేతిక సమస్యలు ఏర్పడి నిర్ణీత కక్ష్యలోకి వెళ్లలేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పీఎస్ఎల్‌వీ-సి61 ప్రయోగంలో ప్రతి అంశాన్ని శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా

- తరువాయి 2లో..

### స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ

# భాగస్వాములు కావాలి



- అక్టోబర్ 2 నాటికి చెత్త లేని పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
- స్వచ్ఛ ఆంధ్ర తోనే నిజమైన స్వర్ణ ఆంధ్ర సాధ్యం
- సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం
- హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తాం
- రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతం చేశాం... భవిష్యత్తులోనూ ఫ్యాక్షన్ తలెత్తనివ్వం
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- సీ.క్యాంపు రైతుబజార్ సందర్శన అనంతరం రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాటామంతీ
- పాణ్యం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల
- రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన



**పాణ్యం (కర్నూలు), మే 17 (తెలుగురాష్ట్రం)**

స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలుగుదేశం హయాంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకలించివేశామని, భవిష్యత్తులోనూ సీమ గడ్డపై ఫ్యాక్షన్ మాట వినబడనివ్వమని స్పష్టం చేశారు. సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు సీ క్యాంప్ రైతుబజార్ ను పరిశీలించి అక్కడ రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు.

#### స్వచ్ఛాంధ్ర సాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలి



నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహించాలి. దుమ్ము దులిపి స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. ఆధునిక ప్రపంచంలో చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతిరోజూ అందరూ యోగా చేయాలి. వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకూ యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం.

#### వ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధుడి కథను వినిపించిన సీఎం చంద్రబాబు

వ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధిడి కథ మనకు కనువిప్పు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. బుద్ధుడు, శిష్యుడు మధ్య జరిగిన సంభాషణను ముఖ్యమంత్రి చదివి వినిపించారు. ఓరోజు బుద్ధుని దగ్గరకు వచ్చిన ఓ శిష్యుడు... మీరు ప్రపంచంలోని అందరి గురించి ఆలోచిస్తున్నారు. మీ సొంత శిష్యుల సంక్షేమం మీద కూడా కొంచెం దృష్టిపెడితే బాగుంటుంది కదా?" అన్నాడు. అందుకు ఏం కావాలో కోరుకోమని బుద్ధుడు చెప్పగా... తన బట్టలు పూర్తిగా చిరిగిపోయాయని, కొత్త బట్టలు కావాలని కోరాడు. బుద్ధుడు ఇచ్చిన కొత్త వస్త్రాలను తీసుకుని శిష్యుడు ఇంటికి వెళ్లిపోయాడు . కొద్ది రోజుల తర్వాత... బుద్ధుడుకి తన శిష్యుడికి ఇచ్చిన వస్త్రం గుర్తొచ్చి తానిచ్చిన కొత్త బట్టలు గురించి అడిగాడు. పాత వస్త్రం ఏం చేశావని బుద్ధుడు అడగ్గా అది నా పడక బొంతలో పరుపుగా వాడుతున్నానని శిష్యుడు చెప్పాడు. ఆ పాత పరుపును ఏం చేశావని అడగ్గా ...ఆ పాత బొంతను కిటికీ తెరగా వాడుతున్నా అన్నాడు. మరి పాత తెరను ఏం చేశావనగా....వంటగదిలో వేడి పాత్రలు దించేందుకు మసిగుడ్డగా ఉపయోగిస్తున్నా

- తరువాయి 2లో..

### ఆగస్టు 15 నుండి ఏపీలో మహిళలకు

# ఉచిత బస్సు ప్రయాణం

### సిఎం చంద్రబాబు




**కర్నూలు మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఎపి రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. శనివారం కర్నూలులో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

- తరువాయి 2లో..

# ఆపరేషన్ సిందూర్..

### సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీలు




**అమరావతి మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీ వ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం సందర్భంగా తిరంగా ర్యాలీ చేపట్టారు. ఏపీలో తిరంగా ర్యాలీలు కొనసాగుతున్నాయి. గుంటూరులో ఆపరేషన్ సిందూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఏపీఐడీసీ ఛైర్మన్

- తరువాయి 2లో..

### నీ విజయం దేశానికే

# గర్వకారణం..



నీరజ్‌పై సీఎం ప్రశంసల జల్లు

- వార్త 3లో..

https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి ప్రశ్నలు ఆశ్చర్యకరం!!

అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు దేశ రాష్ట్రపతి పద్నాలుగు ప్రశ్నలు సంధించడం, న్యాయ సలహా కోరడం ఆశ్చర్యంగా ఉంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలను పరిరక్షిస్తూ అన్ని వ్యవస్థలను కాపాడవలసిన ప్రధాన బాధ్యత రాజ్యాంగ వ్యవస్థలదే. ప్రథమ పౌరుడు అంటే రాష్ట్రపతి నుండి మొత్తం పౌరులందరికీ చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుంది. ప్రతిఒక్కరూ తమ విధులను సకాలంలో నిర్వర్తించాలి. ఎవరికీ ఎటువంటి మినహాయింపు ఉండకూడదు. నిర్దిష్ట కాల పరిమితిలో రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పడంలో తప్పేమీలేదు. అది పూర్తిగా సముచితమే. మరి అసలు సమస్య ఎక్కడ ఉత్పన్నమైంది? ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో అనేక బిల్లులు ప్రవేశపెడతాయి. వాటి ఆమోదం తర్వాత మాత్రమే ఆ బిల్లులను గవర్నర్ల వద్దకు తుది ఆమోదముద్ర కోసం పంపిస్తారు. తమిళనాడు, కేరళతో సహా ఆయా రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించిన తర్వాత కూడా గవర్నర్లు రాజకీయ ఉద్దేశాలతో ఆ బిల్లులను అనేక నెలలపాటు ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా తొక్కిపెట్టారు. రాష్ట్రాల హక్కులను హరించడమే కాకుండా, దాడి కూడా. అందువల్లనే ఇటీవల కొన్ని రోజుల కిందట సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. ఇందులో కీలకమైన తీర్పు ఏమిటో కూడా చూడాలి. గవర్నర్లను కచ్చితంగా ఆమోదించి తీరాలని కోర్టు ఎక్కడా చెప్పలేదు. కాలయాపన లేకుండా నిర్దిష్ట సమయంలో నిర్ణయం తీసుకోమని మాత్రమే స్పష్టం చేసింది. అసలు రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి తగిన విధంగా జోక్యం చేసుకుని తనకున్న విశిష్టమైన అధికారాలతో గవర్నర్లకు సరైన దిశానిర్దేశం చేస్తే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమయ్యేవే కాదు. పైగా గవర్నర్ల నియామకాల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు కూడా తీవ్ర విమర్శలకు తావిస్తున్నది. రాజ్యాంగ వ్యవస్థలే కాదు, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన సంస్థలపైనా ఆధిపత్యం చెలాయించే ధోరణి పెరిగింది. ఇప్పటికైనా రాజ్యాంగ వ్యవస్థల మధ్య సమన్వయం అవసరం. దానికి రాజకీయపరమైన వివాదాలకు తావివ్వకుండా గవర్నర్లు వ్యవహరిస్తేనే ఈ సమస్యకు ముగింపు. అందుకు కేంద్ర ప్రభుత్వం హుందాగా వ్యవహరించాలి. అన్ని రాష్ట్రాలను వివక్షలేకుండా సమానంగా చూడాలి. నిధులు, ఇతర అభివృద్ధి విషయాల్లో సహకరించాలి. గవర్నర్లను అడ్డుపెట్టుకుని కక్ష సాధింపు చర్యలు సముచితం కాదన్న విషయాన్ని గ్రహించాలి.

## ముగిసిన ఎపి డిఎస్సీ దరఖాస్తుల గడువు

ఉద్యోగాల కోసం జారీ చేసిన డీఎస్సీ 2025 నోటిఫికేషన్ దరఖాస్తు గడువు గురువారంతో ముగిసింది. చివరిరోజు భారీగా దరఖాస్తులు వచ్చినట్లు విద్యాశాఖ తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీకి ఓవరాల్‌గా 5.67 దరఖాస్తులు వచ్చినట్టు ప్రకటించింది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ ఇచ్చింది. మొత్తం 16 వేల పైచిలుకు టీచర్ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టింది. ఏప్రిల్ 20 నుంచి దరఖాస్తులు స్వీకరణ చేపట్టింది. ఈ నెల 15తో ఆ గడువు కాస్త ముగిసింది. పలువురు అభ్యర్థులు వారికున్న అర్హతలకు బట్టి ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు అప్లై చేసుకున్నారు. వేరే రాష్ట్రాలకు చెందినవారు ఏడు వేల మంది అప్లై చేసుకున్నారు. ఈ పోస్టుల కోసం అత్యధికంగా కర్నూలు జిల్లా నుంచి దాదాపు 40 వేల మంది దరఖాస్తు చేశారు.కడప జిల్లా నుంచి అత్యల్పంగా 15,812 మంది అప్లై చేసుకున్నారు. విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మే 30 నుంచి హాల్ టికెట్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వం వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు వాటిని డౌన్లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు వారి వారి లాగిన్ వివరాలతో పొందే అవకాశం ఉంది. మే 20 నుంచి మాక్ టెస్టులు రాసే ఆప్షన్ అందుబాటులోకి రానుంది. ఏపీ వ్యాప్తంగా డీఎస్సీ పరీక్షలు జూన్ 6 నుంచి ప్రారంభమై, జులై 6 వరకు జరుగుతాయి. సీబీటీ విధానంలో పరీక్షలను నిర్వహిస్తున్నారు. ప్రాథమిక కీలను పరీక్షలు పూర్తయిన రెండు రోజుల్లో విడుదల చేయనుంది విద్యాశాఖ. ప్రాథమిక కీల విడుదల తర్వాత వారం పాటు అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారు. గడువు ముగిసిన తర్వాత ఫైనల్ కీని ప్రకటిస్తారు. వారం రోజుల తర్వాత మెరిట్ జాబితా విడుదల కానుంది.

## పాక్ పై దౌత్య యుద్ధానికి సిద్ధమైన భారత్..

కీలక భాగస్వామి దేశాలకు పంపబోతోంది. ఈ అఖిలపక్షంలో కాంగ్రెస్ నుండి శశి థరూర్, బిజెపి నుండి రవిశంకర్ ప్రసాద్, జెడియు నుండి సంజయ్ కుమార్ ఝా, బిజెపి నుండి బైజయంత్ పాండా, డిఎంకె నుండి కనిమొళి కరుణానిధి, ఎన్‌సిపి నుండి సుప్రియా సులే, శివసేన నుండి ఏక్‌నాథ్ షిండే చోటు కల్పించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ.. "ఉగ్రవాదంపై భారత్ నిరంతర పోరాటం నేపథ్యంలో అఖిలపక్ష ప్రతినిధులు ఈ నెల చివర్లో %ఖచీ% భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామి దేశాలను సందర్శిస్తారు. అన్ని రూపాల్లో, వ్యక్తీకరణలలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో జాతీయ ఏకాభిప్రాయం, దృఢమైన విధానాన్ని అఖిలపక్ష ప్రతినిధులు ప్రదర్శిస్తారు. ఉగ్రవాదంపై శూన్య సహనం అనే బలమైన సందేశాన్ని వారు ప్రపంచానికి తెలియజేస్తారు" అని పేర్కొంది.

## నేడు నింగిలోకి రీశాట్ 1 ఉపగ్రహం

పరిశీలించి నిర్ణయం తీసుకుంటున్నారు. ఆదివారం ఉదయం 5:59 గంటలకు ప్రయోగం.. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం షార్ వేదికగా ఆదివారం ఉదయం 5:59 గంటలకు పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్ ద్వారా ఈవోఎస్-09 (రీశాట్-1బీ) ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపనుంది. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ శనివారం ఉదయం 7:59 గంటలకు ప్రారంభమైంది. 22 గంటలపాటు కొనసాగే ఈ కౌంట్‌డౌన్ ముగిసిన వెంటనే షార్‌లోని ప్రథమ ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్ నింగిలోకి దూసుకెళ్తుంది. నాలుగు దశల అనుసంధాన పనులు పూర్తి చేసుకుని ప్రయోగ వేదికపైనున్న పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్‌కు శాస్త్రవేత్తలు శుక్రవారం తుది పరీక్షలు నిర్వహించారు. ఇక, పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్ నమూనాను ఇస్రో చైర్మన్ నారాయణన్ శ్రీవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ పరమేశ్వరిని నారాయణన్ శాస్త్రవేత్తలతో కలిసి దర్శించుకున్నారు. పీఎస్ఎల్వీ-సీ61 ప్రయోగం విజయవంతం కావాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

### ఉపగ్రహం ప్రత్యేకతలు

%రీశాట్-1బీ ఉపగ్రహంలో అమర్చిన సీ-బ్యాండ్ సింథటిక్ అపార్చర్ రాడార్ (సార్) ప్రత్యేకత. ఈ రాడర్ సహాయంతో పగలు, రాత్రి.. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా భూ ఉపరితలాన్ని హై-రిజల్యూషన్ చిత్రాలను తీసి పంపుతుంది. ఇటీవల భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితులు నెలకొన్న సమయంలో భారత సైనిక దళాలకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుంది. దేశ భద్రత, సైనిక అవసరాలకు అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించడంలో రీశాట్-1బీ కీలకం కానుంది. ఉగ్రవాదుల స్థావరాలు, వారి కదలికలను పసిగట్టడంతో పాటు, సరిహద్దు ప్రాంతాలలో శత్రువుల బలగాలకు సంబంధించిన కార్యకలాపాలను కూడా నిశితంగా పరిశీలించి.. హై రిజల్యూషన్ ఫొటోలను తీసి పంపుతుంది.

## ఆగస్టు 15 నుండి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

చంద్రబాబు ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. ఇక వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి తల్లికి వందనం అమలు చేయబోతున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఎన్నికల ముందుకు హామి ఇచ్చినట్లుగానే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ పథకం వర్తింపు జేస్తామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తామని అన్నారు. ప్రధాని మోడీ కూడా వస్తున్నారనీ, యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు శిక్షణ ఇస్తామని, ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని సిఎం చంద్రబాబు కోరారు.

అని చెప్పాడు. వస్తువులను ఎలా వాడుకోవాలో తెలిసిన శిష్యుణ్ణి మనస్ఫూర్తిగా బుద్ధుడు అభినందించాడు. ఈ ప్రపంచంలో దేన్నీ వృథా చేయకుండా ప్రతి దాన్ని రీ సైకిల్ చేయడం ద్వారా ఉపయోగించుకోవచ్చని చెప్పేందుకే ఈ కథను చెప్పానని సీఎం చంద్రబాబు అన్నారు.

### పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయింది. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేయమని మంత్రి నారాయణకు చెప్పాను. ఇప్పటి వరకూ 55 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించారు. రోడ్డుపై చిన్న కాగితం ముక్క కూడా వేయకుండా బాధ్యతగా వ్యవహరించే దేశం జపాన్ . మనమూ దీన్ని అలవాటు చేసుకోవాలి. చెత్త నుంచి ఎనర్జీ తీసే ప్రాజెక్టులు ప్రస్తుతం రెండు పనిచేస్తున్నాయి. భవిష్యత్ లో రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడపలో అందుబాటులోకి వస్తాయి. వీటి వల్ల 90 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండే చెత్త ఎనర్జీగా తయారవుతుంది. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు బాగా పనిచేస్తున్నాయి. ఓర్వకల్లు డ్వాక్రా సంఘాలు కోవా బాగా తయారుచేస్తున్నారు. కోటిమందికి పైగా ఉన్న డ్వాక్రా మహిళలు గ్రామాల్లో ప్రజా చైతన్యం తేవాలి. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి కంపోస్ట్ తయారీకి కేంద్రాలు ఏర్పాటు చేశాం. చెత్తను సేకరించి దాన్ని కంపోస్ట్ గా తయారుచేసి రైతులకు ఎరువుగా ఇవ్వాల్సిన బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నాం. పొడి చెత్తను పరిశ్రమలకు పంపి రీ సైక్లింగ్ చేయిస్తాం. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చెరువులు శుభ్రం చేయబోతున్నాం. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్స్ వేస్తాము. 123 మున్సిపాలిటీ మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్లు పెట్టాం. అనంతపురం, సత్యసాయి జిల్లాలు ఓడీఎఫ్ ప్లస్ గా నిలిచాయి. 15, 995 గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్ గా చేయాలని నిర్ణయించాం. 2026 మార్చి నాటికి వందశాతం ఓడీఎఫ్ ప్లస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.




### మరిన్ని రైతు బజార్లు అందుబాటులోకి తెస్తాం



రైతులకు గిట్టుబాటు ధర రావాలి, వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందాలనే లక్ష్యంతో 1998లో నేను రైతు బజార్ లు ప్రారంభించాను. పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులు ప్రారంభించాం. బస్సు వెనుక సీట్లు ఖాళీ చేయించి అందులో కూరగాయలు వేసి రైతు బజార్లకు రైతులు తరలించేలా ఏర్పాట్లు చేశాం. దీనివల్ల దళారీ బెడద తగ్గించాం. రూ.6 కోట్లు కేటాయించి కర్నూలులోని రైతుబజార్ ని ఆధునీకీకరిస్తాం. ప్రస్తుతమున్న 125 రైతు బజార్ల సంఖ్యను పెంచుతాం. ఒకప్పుడు మొబైల్ రైతు బజార్లు కూడా విజయవంతంగా నడిపించాం.

### రాయలసీమలో కరువు మాట వినబడదు

నేను సీమ బిడ్డను సీమ అభివృద్ధి నా బాధ్యత. ఒకప్పుడు రాయలసీమ అంటే కరువు, ఫ్యాక్షన్ అనేవారు. నేను వచ్చాక సీమలో ఫ్యాక్షనిజం మాటే వినబడకుండా చేశాను. కరువు రక్కసి నుంచి సీమ ప్రజలను కాపాడాము. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తాం. ప్రస్తుతం సీమలో 18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ ఉంది. రాబోయే ఐదేళ్లలో 36 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ పెడతాం. 16 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ వారు పట్టించుకోలేదు. మైక్రో ఇరిగేషన్ కింద ప్రతి రైతుకు 10 ఎకరాల వరకూ 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. సీమ నాలుగు జిల్లాలకూ నాలుగు ఎయిర్ పోర్టులు (తిరుపతి, కడప, పుట్టపర్తి, ఓర్వకల్లు) ఉన్నాయి. టీడీపీ చొరవతో ఈ జిల్లాలకు జాతీయ రహదారులు అనుసంధానమయ్యాయి. రాబోయే రోజుల్లో సీమ గ్రీన్ ఎనర్జీకి హబ్ గా తయారవుతుంది. సోలార్ ఇక్కడి నుంచే ఉత్పత్తవుతుంది. విండ్ ఎనర్జీ ఇక్కడి నుంచే వస్తుంది. దేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి సీమ కేంద్రంగా పనిచేస్తుంది. ఓర్వకల్లు, కొప్పర్తి లో రూ. 5 వేల కోట్ల ఖర్చుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తుంది. పోలవరం-బనకచర్ల పూర్తయితే రాయలసీమకు గేమ్ చేంజర్ అవుతుంది. లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు అనేక పరిశ్రమలు తెస్తున్నాం.

### ఓవైపు సంక్షేమం -మరోవైపు పెట్టుబడులు

ఎన్డీఏ ప్రజా ప్రభుత్వం. అర్హులకు సంక్షేమం అందిస్తూనే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెస్తున్నాము. ఇప్పటికే 76 ప్రాజెక్టులు తెచ్చాం. రూ.4.96 లక్షల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా రాష్ట్రంలో 4.51 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 4 వేలు మొదలు రూ. 15 వేల వరకూ పింఛను అందిస్తున్నాము. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాము. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాము. స్కూళ్లు తెరిచేలోగా డీఎస్సీ ద్వారా టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం కింద రూ. 15 వేలు జమ చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. సోలార్ వెలుగులు తెస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇంటిపై కరెంటు తయారీ సౌకర్యం కల్పిస్తాం. అందరం కలిసి పేదలకు అండగా ఉందాం. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా రూపుదిద్దుకుందాం. అవసరమైన సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం. ఆదాయాన్ని పెంచే మార్గం చూపిస్తాం. పేదల జీవితాల్లో వెలుగు తేవడానికి పని చేస్తా. నేను పడే కష్టం నా కోసం, ధనవంతుల కోసం కాదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే నిర్భాగ్యులు తృప్తిగా ఉండాలని ఆలోచిస్తున్నాను. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలను అభినందిస్తున్నాను.

### పాణ్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అలాగే పాణ్యం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల చేశారు. కర్నూలు జిల్లాలో ఇంటింటికీ సురక్షిత నీరు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు.



## కిలోకు రూ.500 ధరకు కోకో గింజల కొనుగోళ్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్**

**క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కోకోకు గిట్టుబాటు ధర కల్పించాలని ట్రేడర్లకు మంత్రి దుర్గేష్ ఆదేశం**

**కోకో రైతుల దగ్గర నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని సూచన**

**కోకో రైతులను ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని హామీ**



అమరావతి మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కోకో గింజలను కిలోకు రూ.500 ధరకు కొనుగోలు చేసేందుకు మాండలీజ్ సంస్థ అంగీకరించిందని మంత్రి కందుల దుర్గేష్ గారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తాము పండించిన కోకో పంట ఉత్పత్తులకు ధర లేకపోవడంతో ఆందోళనకు దిగిన రైతులకు భరోసానిస్తూ శనివారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ గారు అధికారులు, ట్రేడర్లు, రైతులతో కోకో కొనుగోళ్లు,గిట్టుబాటు ధరలపై చర్చించారు. రైతులు అహర్నిశలు శ్రమించి పండించిన కోకో గింజలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు, కంపెనీలకు మధ్య అనుకూల వాతావరణం ఉండాలని, కంపెనీలు రైతు పక్షపాతిగా వ్యవహరించాలని సూచించారు. కోకో రైతులు సాగు చేసిన చివరి గింజ వరకు కొనుగోల

## ఆపరేషన్ సిందూర్..

(మొదటి పేజీ నుంచి తరువాయి)

దేగల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ ర్యాలీకి భారీగా ప్రజలు హాజరయ్యారు. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గమన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హాట్సాఫ్ తెలియజేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యమని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. అనంతపురంలో ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం సందర్భంగా అనంతలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ నుంచి టవర్ క్లాక్ సప్తగిరి సర్కిల్ వరకు జాతీయ జెండాతో భారీ తిరంగా ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్‌తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ , కలెక్టర్ వినోద్ కుమార్ , ఎస్పీ జగదీష్ , జిల్లా ఉన్నతాధికారులు నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. సమచార శాఖ మంత్రి పార్దసారధి , జిల్లా కలెక్టర్ మురళీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేమూరు సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభించారు. రైతులకు వ్యవసాయ యంత్రాలు పంపిణీ చేశారు. స్వచ్ఛంద - స్వర్ణాంధ్రలో భాగంగా మానవహారం నిర్వహించారు. వేమూరులో రోడ్ల వెంట మంత్రి పార్దసారధి, ఎమ్మెల్యే ఆనంద బాబు మొక్కలు నాటారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలతో మంత్రి పార్దసారధి ప్రతిజ్ఞ చేయించారు. ఉచిత వైద్య శిభిరాన్ని పార్దసారధి, ఆనంద బాబు ప్రారంభించారు. తూర్పుగోదావరి జిల్లా: దేశం కోసం సైన్యం -సైన్యం కోసం మనం అంటూ కొవ్వూరులో తీరంగ యాత్ర భారీ ర్యాలీ చేపట్టారు. ఆపరేషన్ సిందూర్‌కు అభినందనలు తెలుపుతూ కొవ్వూరు పట్టణంలో 1500 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా యాత్రి నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లా: ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భీమవరంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజినేయులు, ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, టిడిపి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. విస్సాకొడేరు వంతెన వద్ద నుంచి అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం వరకూ ర్యాలీ సాగింది.

# ఘనంగా జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం

- కులపతి హెూదాలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్
- ఆవిష్కరణ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు చేరాలి
- రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

అనంతపురం, మే 17 : (తెలుగురాష్ట్రం)

అనంతపురం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ)లో శనివారం 14వ స్నాతకోత్సవం కార్యక్రమం సంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులపతి హెూదాలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ముందుగా జేఎన్టీయూ ఆర్డర్ కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ కు జేఎన్టీయూ వైస్ ఛాన్సర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు, యూనివర్సిటీ అధికారులు ఘన స్వాగతం పలికారు . తదనంతరం ఆడిటోరియంలో 14వ స్నాతకోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ ప్రొ.హెచ్.సుదర్శనరావు జేఎన్టీయూ ప్రగతి నివేదికను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐఐటి కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ ప్రొ.ఎంఆర్. మాధవ్ (రిటైర్డ్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ సెక్రెటరీ డా.ఎం.జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తర్వాత హైదరాబాద్ లారెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.సత్యనారాయణ చావకు గౌరవ డాక్టరేట్ ను రాష్ట్ర గవర్నర్ ప్రధానం చేశారు. అనంతరం 41 మందికి బంగారు పథకాలను గవర్నర్ అందజేశారు. అందులో పూజిత్ కుమార్ రెడ్డి అత్యధికంగా ఆరు బంగారు పథకాలు, విద్యార్థిని సుప్రజా నాలుగు బంగారు పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ) 14వ స్నాతకోత్సవాన్ని జరుగుకుంటున్న శుభసందర్భములో, విజ్ఞానం, ఆవిష్కరణల సాధనలో అతిముఖ్యమైన, మనమంతా గర్వించదగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ – అనంతపురం ఛాన్సలర్‌గా, వర్ధమాన ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, భావి పారిశ్రామికవేత్తలు మరియు నాయకులతో కూడిన ఈ సభను ఉద్దేశించి మీ ముందు నిలబడి ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నానన్నారు. నేటి స్నాతకోత్సవం అకడమిక్ విజయాన్ని సాధించడానికి విద్యార్థులు చేస్తున్న ప్రయత్నాలకు నివాళి. శాస్త్రీయ మరియు సాంకేతిక సవాళ్లను కొనసాగించే మీ సామర్థ్యం మీ మానసిక సామర్థ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా జ్ఞాన సముపార్జన మరియు అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. మీ విజయాలు, మీ స్వంత సామర్థ్యాలను మాత్రమే కాకుండా, సహాయక తల్లిదండ్రులు, సలహాదారులు మరియు స్నేహితుల ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ అనంతపురం ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ మరియు ఫార్మసీలలో అసాధారణమైన విద్యను అందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ సాంకేతిక విశ్వవిద్యాలయంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందన్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల, ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు, వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్య జిల్లాలను కవర్ చేస్తూ, జేఎన్టీయూ అనంతపురం స్థానిక యువతకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చిందన్నారు. 2008లో ప్రారంభమైనప్పటి నుండి జేఎన్టీయూ అత్యుత్తమ సాంకేతిక విద్యను అందించడంలో నైపుణ్యం కోసం ప్రయత్నిస్తూనే ఉందన్నారు. సామాజిక సమ్మిళితత, సాంకేతిక పురోగతి, దృఢమైన పాలన మరియు స్థిరమైన అభివృద్ధి. ప్రతి పౌరుడు నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మరియు గౌరవప్రదమైన జీవితాన్ని పొందగల భారతదేశాన్ని ఇది ఊహించిందని అన్నారు. వికసిత్ భారత్ చొరవ భారతదేశాన్ని స్వావలంబన– ఆత్మనిర్భర్ భారత్‌గా మార్చాలని నొక్కి చెబుతుంది, అదే సమయంలో ప్రపంచ వేదికపై కూడా ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు.. ఈ దృక్పథాన్ని సాధించడానికి, ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, పునరుత్పాదక ఇంధనం, స్టార్టప్‌లు, విద్య, ఆరోగ్యం మరియు నైపుణ్యాభివృద్ధి వంటి వివిధ రంగాలలో అనేక కార్యక్రమాలను ప్రారంభించిందనీ గవర్నర్ తెలిపారు. పౌరులు, విద్యార్థులు, యువత మరియు అన్ని సంస్థలను ఈ కల కోసం చురుకుగా సహకరించడానికి ప్రోత్సహించే విధానం భాగస్వామ్యమైనది ఆయన తెలిపారు ఆంధ్రప్రదేశ్‌లో, కేంద్ర మరియు రాష్ట్ర నేతృత్వంలోని రెండు కార్యక్రమాల ద్వారా వికసిత్ భారత్ విజన్ బలంగా అమలు చేయబడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తన సంక్షేమం, అభివృద్ధి మరియు విద్యా విధానాలను జాతీయ ఫ్రేమ్‌వర్క్‌లతో అనుసంధానించింది. పీఎం గతి శక్తి, పీఎం విశ్వకర్మ యోజన, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ మరియు అమృత్‌సరోవర్ ప్రాజెక్టులు వంటి అనేక ప్రధాన జాతీయ కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో సమర్థవంతంగా స్వీకరించబడ్డాయి మరియు అమలు చేయబడ్డాయన్నారు. ఆంధ్రప్రదేశ్ తన సౌర మరియు పవన శక్తి సామర్థ్యాలను అనంతపురం మరియు కడప జిల్లాల్లో ప్రాజెక్టుల ద్వారా వేగంగా విస్తరింపజేస్తోంది. సుస్థిర ఇంధనంపై వికసిత్ భారత్‌కు ప్రాధాన్యత ఇస్తోంది. పారిశ్రామికీకరణ మరియు మెరుగైన కనెక్టివిటీని పెంచడానికి విశాఖపట్నం–చెన్నై పారిశ్రామిక కారిడార్ (విసీఐసీ) మరియు భారతమాల పరియోజన వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు జరుగుతున్నాయనీ పేర్కొన్నారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ యువతలో ఉపాధి నైపుణ్యాలను మెరుగుపరచడానికి మెగా జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు మరియు ప్రైవేట్ పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. ఎన్టీఆర్ వైద్య సేవ వంటి ప్రజారోగ్య పథకాలు ఆయుష్మాన్ భారత్ దృష్టిని పూర్తి చేస్తాయి, లక్షలాది మందికి అందుబాటు ధరలో ఆరోగ్య సంరక్షణను అందజేస్తాయి. ఈ కార్యక్రమాల ద్వారా, 2047 నాటికి వికసిత్ భారత్–అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క పెద్ద లక్ష్యానికి దోహదం చేయడానికి ఆంధ్రప్రదేశ్ గణనీయమైన ప్రగతిని సాధిస్తోంది. జేఎన్టీయూ అనంతపురం రాష్ట్ర ప్రభుత్వంతో అనుసంధానించబడిన వివిధ చర్యలను అమలు చేయడం ద్వారా వికసిత్ భారత్‌కు అపారమైన సహకారం, చొరవ అందిస్తోందన్నారు.




స్వర్ణ ఆంధ్ర 2047 అనేది వికసిత్ భారత్ యొక్క జాతీయ మిషన్‌ను పూర్తి చేసే రాష్ట్ర స్వంత విజన్. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా మరియు పెట్టుబడులకు ప్రాధాన్యతనిచ్చే గమ్యస్థానంగా భావించే భావనను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ యొక్క రోడ్‌మ్యాప్,. స్వర్ణ ఆంధ్రలో విద్య ఒక ప్రధాన స్తంభం, నైపుణ్యాభివృద్ధి కళాశాలలు, ఎక్సలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో మరియు విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో పెట్టుబడులు పెట్టబడుతున్నాయనీ గవర్నర్ తెలిపారు.

స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్, గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడాన్ని నిర్ధారిస్తూ, సమ్మిళిత అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. పునరుత్పాదక ఇంధన పార్కులు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ క్లస్టర్లు మరియు సహజ వనరుల పరిరక్షణ వంటి గ్రీన్ ఎకానమీ చొరవలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ఈ చొరవల ద్వారా, ఆంధ్రప్రదేశ్ ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో (%ాణ+%లు) తనను తాను సమలేఖనం చేసుకుంటూ, వృద్ధి సమానంగా మరియు పర్యావరణ అనుకూలంగా ఉండేలా చూసుకుంటోంది. స్వర్ణ ఆంధ్ర 2047 అనేది ఒక స్థిరమైన, సంపన్నమైన మరియు ప్రగతిశీల రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజా–కేంద్రీకృత దృష్టి పెడుతున్నాయి.

21వ శతాబ్దపు సవాళ్లు మరియు అవకాశాలకు యువతను సిద్ధం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత విద్యా సంస్కరణలపై బలమైన ప్రాధాన్యతనిస్తోంది. జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి) 2020 అమలు ఒక ప్రధాన చొరవ, ఇది కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు, సౌకర్యవంతమైన ప్రవేశ మరియు నిష్క్రమణ ఎంపికలు, బహుళ–క్రమశిక్షణా కోర్సులు మరియు ఎంపిక–ఆధారిత క్రెడిట్ వ్యవస్థలను ప్రవేశపెట్టింది. దృష్టి రొటీన్ లెర్నింగ్ నుండి నైపుణ్య అభివృద్ధి, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత మరియు ఆవిష్కరణలపై మళ్లింది. జేఎన్టీయూ అనంతపురం ఇప్పటికే ఎన్ ఈ పి 2020 సిఫార్సులను అమలు చేసిందని మరియు దాని ప్రయోజనాలను పొందుతోందని తెలుసుకుని సంతోషిస్తున్నానన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ మరియు సెమీ–అర్బన్ ప్రాంతాలలో నైపుణ్యాభివృద్ధి కళాశాలల స్థాపన, విద్యార్థులకు పరిశ్రమ–సంబంధిత వృత్తి శిక్షణ మరియు ఉపాధి నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ ఎస్ ఎస్ డి సి కింద, లక్షలాది మంది విద్యార్థులు ఇప్పటికే ఐటీ ఎలక్ట్రానిక్స్, తయారీ, ఆరోగ్య సంరక్షణ మరియు సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ పొందారు. కళాశాలల మౌలిక సదుపాయాల ఆధునీకరణ, మెరుగైన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, హాస్టళు మరియు డిజిటల్ అభ్యాస సౌకర్యాలను నిర్ధారించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. భారతదేశ జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ అనే క్వాంటం కంప్యూటింగ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికలు ప్రకటించింది. భారతదేశంలో క్వాంటం టెక్నాలజీ పరిశోధన మరియు అభివృద్ధికి రాష్ట్రాన్ని ప్రముఖ కేంద్రంగా స్థాపించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం ఈ చొరవ ఉద్దేశించబడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవలో భాగం కావడానికి, రాబోయే విద్యా సంవత్సరం నుండి క్వాంటం కంప్యూటింగ్‌లో మైనర్ డిగ్రీని అందించడానికి జేఎన్టీయూ అనంతపురం చర్యలు ప్రారంభించిందని తెలిసి సంతోషిస్తున్నాను. ఇతర దేశాల్లోని ప్రఖ్యాత సంస్థలతో సహకారం ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది. మొత్తంమీద, ఆంధ్రప్రదేశ్ ఒక డైనమిక్, సమ్మిళితమైన మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉన్నత విద్యా వ్యవస్థను నిర్మించడానికి చురుకుగా పనిచేస్తోంది, ఇది విద్యార్థులు వికసిత్ భారత్ మరియు స్వర్ణ ఆంధ్ర 2047 కు దోహదపడేలా చేస్తుంది. మీలో కొందరు వ్యవస్థాపకులుగా మీ స్వంత మార్గాన్ని రూపొందించుకోవడానికి మొగ్గు చూపవచ్చు. భారతదేశానికి అవసరమైన స్ఫూర్తి అదే. మనది ఆవిష్కర్తల దేశం – 5వ శతాబ్దంలో ఆర్యభట్ట 'జీరో' ఆవిష్కరణ నుండి 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గెలుచుకున్న మొదటి ఆసియన్ అయిన సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ వరకు. వ్యవస్థాపకత అంటే వ్యాపారాలను ప్రారంభించడం మాత్రమే కాదుబీ ఇది సమస్యలను గుర్తించడం మరియు పరిష్కారాలను కనుగొనడం గురించి. ఈ విషయంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అమరావతిలో హబ్–అండ్–స్పోక్ మోడల్ కింద స్థాపించబడింది, అనంతపురమును ప్రతినిధిగా ఉంచారు. ప్రారంభంలో, ఈ కేంద్రం అనంతపురంలోని జెఎన్టియుఎలో ఏర్పాటు చేయబడింది, జెఎన్టియుఎ నాలెడ్జ్ పార్టనర్‌లలో ఒకటిగా పనిచేస్తుందన్నారు. మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఒకసారి చెప్పినట్లుగా, "స్టార్టప్ ఒక సామాజిక సంస్కృతిగా మారిందనీ మరియు సామాజిక సంస్కృతిని ఎవరూ ఆపలేరు." స్టార్టప్‌లు ఇంక్యుబేషన్ సెంటర్లు, పాఠశాలలు మరియు కళాశాలలను సందర్శించడం ద్వారా స్టార్టప్ రంగంలో ముందుకు రావడానికి వ్యక్తులు మరియు సంస్థలకు మద్దతు ఇవ్వడం ద్వారా సమాజానికి తిరిగి ఇవ్వాలని ప్రధానమంత్రి స్టార్టప్‌లను కోరారు మరియు వారి అంతర్దృష్టులను విద్యార్థులతో పంచుకున్నారు. జెఎన్టియు అనంతపురం మన రాష్ట్రంలో ఉద్భవించే స్టార్టప్‌లతో సంభాషించడం ద్వారా ఈ దిశలో నాయకత్వం వహించాలన్నారు. మన గ్రామీణ ప్రకృతి దృశ్యాలు, టైర్–2 మరియు టైర్–3 నగరాలు మరియు తక్కువ సేవలు అందిస్తున్న సమాజాలలో అవకాశాల కోసం వెతకమని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను. సాంకేతికత ఒక శక్తివంతమైన శక్తివంతం. దానిని సానుభూతితో కలిపితే, మీరు జీవితాలను మార్చే స్థిరమైన సంస్థలను నిర్మిస్తారు. నేను భారతరత్న డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం, దార్శనిక శాస్త్రవేత్త, మన భారత మాజీ రాష్ట్రపతి గారి మాటలను ఉటంకించాలనుకుంటున్నాను: "కలలు కనండి, కలలు కనండి. కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి." ఆయన తెలిపారు.




జేఎన్టీయూ అనంతపురం, దాని ఇంక్యుబేషన్ సెంటర్లు మరియు ఇన్నోవేషన్ సెల్స్ ద్వారా, విద్యార్థులను వినియోగించుకుని అనుసరించడం కంటే సృష్టించి, నడిపించమని ప్రోత్సహిస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించుకోవాలని, మార్గదర్శకులతో నెట్‌వర్క్ చేయాలని మరియు ఆ మొదటి అడుగు వేయాలని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను. "వెయ్యి మైళ్ల ప్రయాణం ఒకే అడుగుతోనే ప్రారంభమవుతుంది" అనే సామెత చెప్పినట్లుగా. అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోండి, మీ ఆలోచనలను నమ్మండి మరియు మీపై నమ్మకం ఉంచలన్నారు.

ప్రియమైన విద్యార్థులారా, మనం ఇప్పుడు అల్, మెషిన్ లెర్నింగ్ మరియు ఆటోమేషన్ ద్వారా నడిచే నాల్గవ పారిశ్రామిక విప్లవంలో ఉన్నాము. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) పురోగతికి అనుగుణంగా ఉండటానికి, విద్యార్థులు సంబంధిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. తాజా పరిణామాల గురించి తెలుసుకోవడం మరియు ఆల్–పవర్డ్ లెర్నింగ్ టూల్స్‌ను స్వీకరించడం. అందువల్ల, నిరంతర నైపుణ్య అభివృద్ధి విజయానికి కీలకమన్నారు.

### జేఎన్టీయూ అనంతపురం నినాదాన్ని గుర్తుచేసుకుందాం -

"యోగ కర్మసు కౌశలం," భగవద్గీత నుండి, అర్థం – యోగా అంటే చర్యలో నైపుణ్యం. ఇది బుద్ధిపూర్వకంగా మరియు ఖచ్చితత్వంతో చర్యలను చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. మీరు సాఫ్ట్‌వేర్‌ను కోడింగ్ చేస్తున్నా, ప్లాంట్‌ను నిర్వహిస్తున్నా, పాఠశాలలో బోధించినా లేదా మీ స్వంత కంపెనీని నడుపుతున్నా, మీరు చేసే ఏ పనిలోనైనా రాణించండి. భవిష్యత్తుకు నిరోధకమైన, సమస్య పరిష్కారం, విశ్లేషణాత్మక ఆలోచన, భావోద్వేగ స్థితిస్థాపకత, సాంస్కృతిక కమ్యూనికేషన్ మరియు డిజిటల్ అక్షరాస్యత వంటి నైపుణ్యాలను పెంపొందించుకోండి. సమాజం పట్ల, ప్రకృతి పట్ల మనకున్న బాధ్యతను మనం మరచిపోకూడదు. నిజమైన విద్య కేవలం వ్యక్తిగత లాభం గురించి కాదు, సామూహిక ఉద్ధరణ గురించి. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకసారి చెప్పినట్లుగా "అత్యున్నత విద్య అంటే మనకు సమాచారాన్ని అందించడమే కాదు, మన జీవితాన్ని సమస్త ఉనికితో సామరస్యంగా మార్చేది"అని అన్నారు. మీ అభ్యాసం సమాజ భాగస్వామ్యంగా మారనివ్వండి. గ్రామీణ భారతదేశం కోసం స్వచ్ఛందంగా ముందుకు సాగండి మరియు ఆవిష్కరణలు చేయండి మరియు స్థిరమైన పరిష్కారాలను నిర్మించండి. ఈ గ్రామాల భూమిలో, మీ ప్రభావం కార్పొరేట్ బోర్డు గదులను దాటి అట్టడుగు స్థాయి వరకు చేరుకోవాలి. గొప్ప తత్వవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి భరతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ ఒకసారి ఇలా అన్నారు "చీమను చూసి క్రమశిక్షణను నేర్చుకో, భూమిని చూసి ఓర్పును నేర్చుకో, చెట్టును చూసి ఎదుగుదల నేర్చుకో, ఉపాధ్యాయుని చూసి సుగుణాలను నేర్చుకో" అని అన్నారని గుర్తు చేశారు. మనం తెలివైన గ్రాడ్యుయేట్లను మాత్రమే కాకుండా కరుణ, పౌర భావం మరియు జ్ఞానంతో నిండిన మంచి మానవులను తయారు చేయాలి. మన గ్రాడ్యుయేట్లు ఆవిష్కరణ మరియు సమ్మిళితత్వం రెండింటిలోనూ విజేతలుగా ఎదగాలి. ముగింపులో, మీలో ప్రతి ఒక్కరి జీవితం ఒక ఉద్దేశ్యం, శాంతి మరియు శ్రేయస్సుతో నిండి ఉండాలని నేను కోరుకుంటున్నాను. మీ కోరికలను సాధించడంలో నిర్భయంగా ఉండండి మరియు ఏ వైఫల్యం మిమ్మల్ని నిరుత్సాహపరచనివ్వకండి మరియు ఏ విజయం మిమ్మల్ని సంతృప్తి చెందనివ్వకండి. ప్రపంచం మీ ఆలోచనలు, మీ నాయకత్వం, మీ కరుణ కోసం ఎదురు చూస్తోంది. ధైర్యంగా అడుగు పెట్టండి, వినయంతో ముందుకు సాగండి మరియు జేఎన్టీయూ అనంతపురం వారసత్వాన్ని గర్వంగా ముందుకు తీసుకెళ్లండి. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీపట్టాలు అందుకున్న విద్యార్థులు అందరికి మరోసారి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ ను శాలువాతో సత్కరించి మెమెంటోని వైస్ ఛాన్సర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఎంఎల్సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డా.పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో కేశవ నాయుడు, యూనివర్సిటీ అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, జేఎన్టీయూ పరిధిలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నీ విజయం దేశానికే గర్వకారణం..

## నీరజ్‌పై సీఎం ప్రశంసల జల్లు




అమరావతి, మే 17: (తెలుగురాష్ట్రం)

దోహా డైమండ్ లీగ్‌లో చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ ఘనత సాధించినందుకు నీరజ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రతిష్మాత్మక డైమండ్ లీగ్ టోర్నీలో 90 మీటర్ల జావెలిన్ విసిరి చరిత్ర సృష్టించిన జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రాకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన సాధించిన ఈ ఘనత ఎంతో గర్వకారణం అంటూ ప్రధాన నరేంద్ర మోదీ సహా రాజకీయప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (%జవీ జప్త్రుఖఅంతీఖఎుఎబ చీుఱఅఎబ%) నీరజ్ చోప్రా విజయంపై స్పందించారు. ఇంతటి ఘనత సాధించిన నీరజ్‌కు హృదపూర్వక అభినందనలు తెలిజేశారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని చెప్పుకొచ్చారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.

**చంద్రబాబు ట్వీట్**

నీరజ్ చోప్రా మరోసారి తన పేరును చరిత్ర పుటల్లో లిఖించారు. 90 మీటర్ల మార్కు కంటే ఎక్కువ దోహా డైమండ్ లీగ్‌లో జావెలిన్ విసిరి దేశం గర్వించేలా చేశారు. నీరజ్‌కు ఈ ఘనత సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు. ఈ మైలు రాయిని దాటడం ద్వారా భారత్ క్రీడా ప్రతిభ ప్రపంచానికి తెలుస్తుంది. నీరజ్ సాధించిన విజయం దేశానికే గర్వకారణం అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఇకపై గ్రామ సర్పంచులతోనే ఉపాధి నిధుల చెల్లింపులు..

## రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఆదేశం

అమరావతి మే 17 : (తెలుగురాష్ట్రం)

రాష్ట్రంలో ఉపాధి నిధులను గ్రామ సర్పంచుల ఆధ్వర్యాన చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆర్థిక వికేంద్రీకరణ విభాగం డైరెక్టర్ రామ్ ప్రతాప్ ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ఎపి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల కోసం మెటీరియల్ సప్లైదారులకు చెల్లించే నిధులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఒ) ద్వారా చెల్లించే విధానం 2021లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ఈ విధానం సరికాదని కేంద్ర మంత్రిత్వశాఖ పేర్కొంది.








తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
ఆదివారం 18 మే 2025

## జోన్ 2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ రత్నంచే స్వచ్ఛ ఆంధ్ర దివస్



**అమలాపురం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీఎస్ఆర్టీసీ అమలాపురం డిపోలో శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ రత్నం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి రాఘవ కుమార్, అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తితో కలిసి డిపో గ్యారేజ్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఎండ వేడిమిని తట్టుకునే దిశగా అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిపో సిబ్బందితో కలిసి విజయ రత్నం బీట్ ది హీట్ నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. తర్వాత సిబ్బంది అందరికీ మజ్జిగ మరియు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ జి ఆర్ ఎల్ దేవి, అసిస్టెంట్ మేనేజర్ ప్రతిమాకుమారి, ఓ.పి.ఆర్.ఎస్ సూపర్వైజర్ వరహాల బాబు, డిపో గ్యారేజ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రావులపాలెంలో ఎన్డీఏ కూటమి తిరంగ యాత్ర



**కొత్తపేట, మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పాకిస్థాన్ ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పేందుకు ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఈనెల 18వ తేదీ ఆదివారం రావులపాలెంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కూటమి నాయకులతో కలిసి తిరంగ యాత్ర నిర్వహిస్తారని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే సత్యానందరావుతో పాటు జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్, బీజేపీ ఇన్చార్జి అయినవల్లి సత్తిబాబు గౌడ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు రావులపాలెం టిడిపి క్యాంప్ కార్యాలయం నుంచి హైవే మీదుగా కళా వెంకట్రావు సెంటర్ వరకు ఈ తిరంగా యాత్ర జరుగుతుందని కావున ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.

## స్వచ్ఛత, పరిశుభ్రత జీవనశైలిలో భాగం కావాలి

### - డి.ఆర్.ఓ రాజకుమారి





**అమలాపురం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత, పచ్చదనం, పరిసరాల పరిశుభ్రతను జీవనశైలిలో ఒక భాగంగా అలవర్చుకునే దిశగా అవగాహన పెంచుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.ఎల్.ఎన్. రాజకుమారి సూచించారు. శనివారం అమలాపురం కలెక్టరేట్ లో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, పరిశుభ్రత – పచ్చదనం కార్యక్రమాలను ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మే నెలలో వేడిని తగ్గించండి ఇతివృత్తానికి అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత కార్య క్రమాలు నిర్వహించామన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ స్థిరత్వం, సమాజ వాతావరణం స్థితిస్థాపనను ప్రోత్సహించే దిశగా కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ మూడవ శనివారం వేడి ప్రభావాలను తగ్గించడానికి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా పిల్లల్లో వాతావరణ అవగాహన పెంపొందించడానికి. నీటిని సంరక్షించడానికి కార్యాలయాలు, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను చేపట్టామన్నారు. వృద్ధులు, పిల్లలు, కార్మికులు, బహిరంగ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించామన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశాలు, ఇండ్ల కాలనీలో ఇతర నిర్మాణ పనులు జరుగుతున్న ఆయా ప్రాంతాల్లో డ్వామా సంబంధిత శాఖల అధికారులు చలివేంద్రాలు, షెడ్ నెట్ల ఏర్పాటుతో పాటు వైద్య శిబిరాలను నిర్వహించారన్నారు . అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రులు పర్యాటక కేంద్రాలు తదితర ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్రా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. కాశీ విశ్వేశ్వరరావు, వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్, విదేశీ వ్యవహారాల విభాగం సిబ్బంది నాగేంద్ర, నాగసుశీల, సెక్షన్ సూపరింటెండెంట్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరంలో భారీ వర్షం -విరిగిపడ్డ చెట్లు, విద్యుత్ స్తంభాలు



**పోలవరం, మే 17(తెలుగు రాష్ట్రం విలేకరి):**

పోలవరం మండలంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వీచిన ఈదురుగాలులకు పలుచోట్ల భారీ వృక్షాలు రోడ్లపై కూలి వాహనాల రాకపోలకు అం తరాయం కలిగింది. విద్యుత్ స్థంబాలు విరిగిపడి విద్యుత్ వైర్లు తెగిపడడంతో విద్యుత్ సరఫరాకి అంతరాయం కలిగింది. పోలవరం, గూటాల, పట్టిసీమ, కొత్తపట్టిసీమ గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా ఆరబెట్టిన మొక్కజొన్న వరి కళ్ళాలు తడిసి రైతులు ఆం దోళనకు గురయ్యారు. బెస్తావీదిలో భారీ బూరుగు వృక్షం, బిసి కాలనీలో, ముప్పిరిశెట్టి వారి వీదిలో వేపచెట్లు విద్యుత్ స్థంబాలపై పడి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి.

## పట్టిసీమ ఎత్తిపోతల పథకం మోటారు మరమ్మత్తులు



**పోలవరం, మే 17(తెలుగు రాష్ట్రం విలేకరి):**

పట్టిసీమ ఎత్తిపోతల పథకంలో మోటారు మరమ్మత్తులకు గురవడంతో సంబంధిత కాంట్రాక్టరు మరమ్మత్తులకు గురైన మోటారుని విప్పించి శనివారం మరమ్మత్తుల చర్యలు ప్రారంభించారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి 2015 సంవత్సరం నుండి 2025 వరకూ 428.2317 టిఎంసీల నీటిని రాయలసీమ, కృష్ణా, ఉమ్మడి పశ్చిమ డెల్టాలకు నీటిని తరలించింది. దీని ద్వారా సుమారు 9 లక్షల ఎకరాల పంట భూములకు సాగునీరందింది. గోదావరి నీటిమట్టం 14 మీటర్లకు దిగువకు ఉం డడం వలన ఈ ఏడాది రబీ సీజనుకి చివరి వరకూ నీరందడం కష్టతర సాధ్యంగా జరిగింది. గతంలో మెగా ఇంజనీరింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఎత్తిపోతల పథకం నిర్వహణ ఎలాంటి లోటుపాట్లు లేకుండా జరిగేది. నూతనంగా నిర్వహణా భాధ్యతలు స్వీకరించిన పవర్ సొల్యూషన్స్ సంస్థ నిర్వహణా లోపం వలన తరచూ ఎత్తిపోతల పథకంలో మరమ్మత్తులు చోటు చేసుకుంటున్నాయని పలువురు రైతులు చెబుతున్నారు. గత ఏడాది జూన్ 6 న పంపుల వద్ద ఎయిర్వాల్ ప్లాంజ్ ఊడిపోయి గోదావరి జలాలు సమీపంలో పంటచేలను ముంచెత్తాయి. దీంతో పంటలకు నష్టం వాటిల్లింది. నిర్వహక సంస్థ తరచూ పైపులైన్లు, పంపులు, మోటార్లు తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా ఈ ఏడాది రబీ సీజనులో పైపులైన్లు పొడవునా ఉన్న ఎయిర్వాల్ ప్లాంజ్లను కొందరు రైతులు తమ సాగునీటి అవసరాలకు ప్లాంజ్లు 26 ప్రాంతాల్లో తొలగించి వదిలేసారు. వాటిని సంస్థ నిర్వహకులు సరిచేయకపోవడంతో భారీ నష్టాలు జరుగుతున్నాయి. ఎత్తిపోతల పథకం నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## తుని ప్రమాదంలో పోలవరం వాసి మృతి



**పోలవరం, మే 17 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

తూర్పుగోదావరి జిల్లా తుని సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పోలవరం గ్రామానికి చెందిన హజరత్ ఆలీ (32) దుర్మరణం పాలయ్యాడు. గత 15 నెలల క్రితం వివాహమై 6 నెలల పాపకు జన్మనిచ్చిన అపోలో ఫార్మసీలో పని చేస్తున్నాడు. ఆలీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో పోలవరం బిసీ కాలనీలో అతని నివాసం కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. పోలవరంలో విషాదచాయలు అలుముకున్నాయి. తునిలో ఆగి ఉన్న లారీని కారు గుద్దిన ప్రమాదంలో ముగ్గురు మృత్యువాత పడగా ఇద్దరు గాయపడి చికిత్స పొందుతున్నారు. భాదితులు అపోలో ఫార్మసీ ఉద్యోగులు కాగా విజయనగరంలో కంపెనీ మీటింగుకి వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి నుండి అం బులెన్సులో మృతదేహాన్ని పోలవరం తీసుకువచ్చారు.

## మందేశ్వర స్వామికి విశేషంగా తైలాభిషేకాలు





**కొత్తపేట, మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనీశ్వర) స్వామి ఆలయం శనివారం భక్తజనంతో కిటకిటలాడింది. వేకువజామునే ఆలయానికి చేరుకున్న భక్తులు శనిదోష నివారణకు తైలాభిషేకాలు చేయించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తైలాభిషేకాల ద్వారా రూ.1,31,130, అన్న ప్రసాద విరాళాలుగా రూ.31,748 వెరసి రూ.1,62,878 ఆదాయం వచ్చిందని డీసీ చక్రధరరావు తెలిపారు.

## ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించాలి

### - ఆత్రేయపురంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర





**ఆత్రేయపురం, మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**


స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో "బీట్ ది హీట్" అనే థీమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి ఎం.వి.రామారావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, గ్రామ సర్పంచ్ గెడ్డం సుధ తదితరులు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రత్యేకాధికారి రామారావు మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవం పాటించాలని, మంచి ఆలోచనలతో ప్రజలు ముందుకు సాగాలని తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. బీట్ ది హీట్ అనే థీమ్లో భాగంగా వడదెబ్బ నుంచి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఎంపీడీఓ వెంకట రామన్ మాట్లాడుతూ నేడు మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద ముప్పు కాలుష్యం అని, ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఎపిఓ విజయా రెడ్డి, ఎపిఎం, ఆర్.ఎం.డి. గంగాధర్, గ్రేడ్-5 కార్యదర్శి, షేక్ షమీర్ వల్లి, మండల పరిషత్ సీనియర్ సహాయకులు పి.అనిల్ కుమార్, టైపిస్టు పి.పురుషోత్తమరావు, టెక్నికల్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తజనంతో కిటకిటలాడిన వాడపల్లి క్షేత్రం

### - వెంకన్న సేవలో తరించిన వేలాదిమంది భక్తులు - రూ.48,50,199 ఆదాయం







**ఆత్రేయపురం, మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**


కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునుంచే వేలాదిమంది భక్తులు ఆలయానికి చేరుకుని మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు ప్రారంభించారు. ప్రదిక్షణలు చేసే భక్తులతో మాడవీధులు కిటకిటలాడాయి.మేలుకొలుపు, సుప్రభాత సేవ, తొలిహారతి అనంతరం స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. వేసవి ఉష్ణోగ్రతలు, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. చిన్నపిల్లలకు, వృద్ధులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. క్యూలైన్లో ఉన్న భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించారు. భక్తులకు త్వరితగతిన స్వామి వారి దర్శనం పూర్తయ్యేలా శ్రీ స్వామివారి సన్నిధిలో నూతనంగా క్యూలైన్లు, షై ఓవర్లు ఏర్పాటు చేశారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగిపోయింది. ప్రత్యేక దర్శనం ద్వారా రూ.8,34,500, విశిష్ట దర్శనం ద్వారా రూ.10,21,400, వేదాశీర్వచనం ద్వారా రూ.15,73,560, సుప్రభాత దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.20,000, తులాభారం ద్వారా రూ.250, కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా రూ.28,560, లడ్డూ ప్రసాద విక్రయం ద్వారా రూ. 5,44,770, పులిహోర ప్రసాద విక్రయం ద్వారా రూ. 2,07,450, ఆన్లైన్ ద్వారా రూ.1,72,035 వెరసి సాయంత్రం వరకు రూ.48,50,199 ఆదాయం వచ్చిందని డీసీ చక్రధరరావు తెలిపారు.

# ఏలూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు నూతన కమిటీల ప్రమాణ స్వీకారం



ఏలూరు మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆసియాలోనే అతి పెద్దదైన ఏలూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసి, మిగిలిన మార్కెట్ యార్డ్ లకు దిక్సూచిలా నిలపాలని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ఆకాంక్షించారు. యార్డులో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మూడు పార్టీల కలయికతో బలమైన మార్కెట్ యార్డు కమిటీని నియమించడం జరిగిందని, ఈ కమిటీ ఆధ్వర్యంలో యార్డ్ కూడా అంతే బలోపేతం కావాలని వారు సూచించారు. ఏలూరు మార్కెట్ యార్డులో జరిగిన ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, ఇతర కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఏలూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత పవర్ పేటలోని తన స్వగృహం నుండి ఏఎంసీ ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి మార్కెట్ యార్డుకు భారీ ఊరేగింపుగా చేరుకున్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆయన వెన్నంటే ఉన్నారు. అనంతరం యార్డులోని వినాయకుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, వైస్ ఛైర్మన్ నడపన వాణి సూర్యకుమారితో పాటు ఇతర డైరెక్టర్లతో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సభలో ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సారధ్యంలో ఏలూరు మార్కెట్ యార్డు జిల్లాలోని అన్ని ఏఎంసీల కంటే ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రైతు బిడ్డగా రైతుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిఉన్న మామిళ్ళపల్లి పార్ధసారధి ఏఎంసీ ఛైర్మన్ గా నియమితులు కావడం శుభపరిణామమని, ఆ పదవికి ఆయన వన్నె తెస్తారన్న విశ్వాసం తనకు పూర్తిగా ఉందన్నారు. మూడు పార్టీల కలయికతో బలంగా ఉన్న కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందని, భవిష్యత్ లో వీరంతా కలసి, యార్డును మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. యార్డులో నెలకొన్న అన్ని సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తానని, హమాలీలకు అత్యవసరంగా మారిన మరుగుదొడ్ల నిర్మాణాలను ఈ సంవత్సరాంతానికి, జింబో షెడ్ నిర్మాణాన్ని 2026 నాటికి పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. ఒకరికొకరు సహకరించుకుంటే అభివృద్ధి సాధ్యపడుతుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించాలన్నదే మూడు పార్టీల ఏకైక నిర్ణయమని స్పష్టం చేశారు. ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోన్-2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ సమర్ధులైన మామిళ్ళపల్లి పార్ధసారధిని ఏఎంసీ ఛైర్మన్ గా నియమించడం హర్షణీయమని, ఆయన హయాంలో యార్డు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందన్న నమ్మకం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సమర్ధులకు పదవులు ఇస్తున్నారని, దీనివల్ల అన్నిరంగాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఎంసీ ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి మాట్లాడుతూ తనపై పూర్తి విశ్వాసం ఉంచి ఆసియాలోనే అతి పెద్దదైన ఏలూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డుకు ఛైర్మన్ గా నియమించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు అసలు సమస్యలే లేకుండా చేసేందుకు యార్డు తరుపున పాటుపడతానన్నారు. నిమ్మకాయల వర్తకులు, హమాలీ కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా యార్డు పేరు ప్రఖ్యాతలకు మరింత వన్నె తెచ్చేవిధంగా శక్తివంచనలేకుండా శ్రమిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్లు వందనాల దుర్గాభవాని, పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు, జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, నారా శేషు, పలువురు కార్పొరేటర్లు, పార్టీల నాయకులు, యార్డు సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



# భారత్ చేసిన ఆపరేషన్ సింధూర్ దాడులు విజయవంతం

## -కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ.

భీమవరం,మే17(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉగ్రవాద చర్యలకు ప్రతీకారంగా పాకిస్తాన్ పై భారత్ చేసిన ఆపరేషన్ సింధూర్ దాడులు విజయవంత మయ్యాయని కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ అన్నారు. విజయవంతం పహల్గాం ఉగ్రవాద చర్యలకు ప్రతీకారంగా పాకిస్తాన్ పై భారత్ చేసిన ఆపరేషన్ సింధూర్ దాడులు విజయవంతమైన సందర్భంగా శనివారం భీమవరం పట్టణంలో వీసాకోడేరు వంతెన వద్ద నుండి జువ్వలపాలెం రోడ్డులోని అల్లూరి సీతారామరాజు స్మృతివనము వరకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏ పి ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గం స్థాయిలో రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర వేలాదిమంది పౌరరులతో నిర్వహించడం జరిగిందన్నారు. పహాల్గంలో టూరిస్టులు పై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడి అనంతరం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ పై భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పెద్ద ఎత్తున ప్రపంచ దేశాల నుండి మద్దతు లభించింది అన్నారు. ఈ చర్య పెద్ద ఎత్తున విజయవంతమైనదని అన్నారు. భారత్ పై దాడులకు పాల్పడితే ఏ విధముగా భారత ప్రభుత్వం స్పందన ఉంటుందో ప్రపంచ దేశాలుకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ రోజున భారతదేశ%శీ% ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా ఉందని రాబోయే కాలంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదగబోతుందని అన్నారు. ఈ అభివృద్ధిని చూడలేక కొన్ని దేశాలు భారత మీద ఒత్తిడి చేయాలని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పహల్గా%శీ% దాడులలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కు చెందిన వారు ఇద్దరు ఉన్నారని వారిలో కావలికి చెందిన మధుసూదన రావు భార్య మీనాక్షి ప్రసన్న ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగిందన్నారు. ఒక మహిళగా ఆమె మాట్లాడిన మాటలలో మేము భర్తలను కోల్పోయాము మా భర్తలను టార్గెట్ చేసి మా నుదుటున సింధూరాన్ని చెరిపేసినటువంటి పాకిస్తాన్ ఉగ్రవాదులు శిబిరాలు మీద ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో తీసుకున్న చర్యలకు గర్వపడుతున్నామని చెప్పారన్నారు. ఆమె చెప్పిన మాటలకు నా మనసు జలదరించిందని అన్నారు. వారికి ఎప్పుడు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని అన్నారు. రాబోయే రోజులలో భారత్ పై ఇలాంటి చర్యలు పాల్పడే వారిపై తీవ్రమైన చర్యలు ఉంటాయని ప్రపంచానికి తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ చర్యలలో భారతదేశం ప్రయోగించిన ఆయుధాలు ప్రపంచంలో అత్యుత్తమమైన పరిణామాలు, క్వాలిటీ కలిగిన ఆయుధాలుగా ప్రపంచానికి ప్రస్ఫుటమైనదని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత దేశం ఐక్యత చాటడం కోసం భారతదేశ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు తిరంగా యాత్ర వేలాదిమందితో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచంలో అన్ని దేశాల కంటే ఐక్యతకు, న్యాయానికి, ధర్మానికి, నిబద్ధతకు మారుపేరు భారతదేశమన్నారు. పాకిస్తాన్ చేసిన దురాగతలను అరికట్టడానికి భారతదేశం కృత నిశ్చయంతో ఉంటుందని ప్రపంచ దేశాలకు భారతదేశము ఆదర్శమని ఆయన అన్నారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్లు కోటికలపూడి గోవిందరావు, మెరగాని నారాయణమ్మ, టిడిపి, బిజెపి, జనసేన, పార్టీల నాయకులు, కార్యకర్తలు, పట్టణ పౌరులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత ప్రాధాన్యం

## -జిజి హెచ్ స్వచ్ఛ దివస్ లో సిటీ ఎమ్మెల్యే కొండబాబు



కాకినాడ మే 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ ప్రభుత్వ సర్వజనసామాన్య ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిటీ ఎమ్మెల్యే కొండబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం.పీ.ఆర్ విఠల్ అధ్యక్షతన మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడంతోపాటు, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత అత్యవసరమని. ప్రభుత్వ ఆసుపత్రుల్లో శుభ్రత పాటించడం తప్పనిసరిగా ఆచరించాలని హితవు పలికారు. జిజిహెచ్ సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో పరిశుభ్రత పట్ల చైతన్యాన్ని తీసుకువస్తాయని. పర్యావరణ పరిరక్షణ, వ్యాధుల నివారణ,సమాజ హితానికి ఇది కీలకమైన అంశమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల సమన్వయంతో మాత్రమే నిజమైన పరిశుభ్ర భారత లక్ష్యం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచే ప్రయత్నం జరుగుతోందని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, నర్సులు, పారిశుద్ధ్య కార్మికులు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కలు నాటటం ద్వారా పచ్చదనం పెంపొందించడమే కాక, శుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే ఆసుపత్రి యంత్రాంగ లక్ష్యమని డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం స్వచ్ఛ దివస్ లక్ష్యాన్ని వివరిస్తూ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ సి. ఎస్. ఆర్. ఎమ్. వో డాక్టర్ వి. వర ప్రసాద్, ఏ. ఆర్. ఎమ్. వో డాక్టర్ లావణ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ యమున,రేడియాలజీ హెచ్ వోడి డాక్టర్ అనురాధ, నర్సింగ్ గ్రేడ్ 1 సూపరింటేండెంట్ ఎన్. సంధ్యా రాణి, గ్రేడ్ 2 విజయ శ్రీ, హెల్త్ ఇన్ స్పెక్టర్ సువర్ణ రాజు, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మల్లి పూడి వీరు,ఉద్యోగుల సంఘం నాయకులు పేపకాయల వెంకట కృష్ణ, పాలపర్తి మూర్తి బాబు, కట్టిమేను మోహన్, పలు విభాగాల అధిపతులు, నర్సింగ్ విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర

## -ఉష్ణతాపం నుంచి ఉపశమనం అంశంతో కార్యక్రమం నిర్వహణ



ఏలూరు, మే 17,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలు,సంస్థల ఆధ్వర్యంలో మూడవ శనివారం సందర్భంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టారు. ఈ నెలలో అంశంగా ఉష్ణతాపం నుంచి ఉపశమనం(బీట్ ద హీట్) రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడంతో ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆధ్వర్యంలో ఉష్ణతాపం నుంచి వడగాల్పుల నుంచి ఉపశమనం కల్పించే చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు చేపట్టేందుకు వీలుగా శనివారం నుంచి కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సందర్శకుల కోసం తాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది శ్రమదానం చేసి కార్యాలయాలను, ఆవరణలను శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. పలుచోట్ల ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంను,పరిసరాలను సిబ్బంది శుభ్రంచేసి, పక్షులకు, పశువులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో పవర్ పేటలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. కైకలూరు సిహెచ్ సిలో డిసిహెచ్ ఎస్ డాక్టరు పాల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు, పత్తేబాధ రైతు బజారు వద్ద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, ఎస్సీ కార్పొరేషన్ యం.ముక్కంటి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు,ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాలు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు ఆధ్వర్యంలో పక్షులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు

# మెజారిటీ నిర్వాసితులు కోరుకున్న చోట పునరావాసం కల్పించాలి



వి.ఆర్.పురం, మే17(తెలుగు రాష్ట్రం విలేకరి):

మెజారిటీ నిర్వాసితులు కోరుకున్న చోట పునరావాసం కల్పించాలని, వరరామచంద్రాపురం ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్ సరస్వతికి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనేతర నిర్వాసితులకు, తూర్పు గోదావరి జిల్లా గోకవరం, కోరుకొండ, రాజా నగరం పరిసర ప్రాంతాలలో పునరావాసం కల్పించాలని కోరారు. నిర్వాసితులు కోరుకున్న చోట, పునరావాసం ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ సభలు పెట్టి తీర్మానం చేయాలని సూచించారు. ప్రభుత్వం ఖర్చులతో నిర్వాసితులను స్తాలాలు చూపించేందుకు వారే తీసుకు వెళ్లాలని కోరారు. అక్కడి రైతులతో మాట్లాడి సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు అన్నీ విధాలుగా న్యాయం చేయాలని అన్నారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో బొడ్డు సత్యనారాయణ, వైస్ ఏం.పి.పి ముత్యాల భవాని, సర్పంచ్ పిట్టా రామారావు, సోడి నరసమ్మ, వడ్డానపు శారద, ఉప సర్పంచ్ ముంజపు రాము, ముత్యాల గౌతమ్, చిన రాజారావు, కోటం జయరాజు తదితరులు పాల్గొన్నారు..

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా పరిషత్ ఛైర్మన్ ఘంటా పద్మశ్రీ




ఏలూరు, మే, 17,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందన్న వాతావరణ హెచ్చరికల దృష్ట్యా ప్రజలు జాగ్రత్త వహించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఏలూరు జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ తీవ్ర వేసవిలో ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగించేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఎంత తీవ్రత సమయంలో బయట తిరిగే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎంత తీవ్రత తగలకుండా శరీరాన్ని వస్త్రాలతో కప్పుకోవాలని, ఎప్పటికప్పుడు మంచినీటిని త్రాగుతూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వర్ , జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మకర పీఠానికి 250 వెండి అందజేత



భీమవరం మే 17, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి మకర పీఠానికి దాతలు 250 గ్రాముల వెండిని విరాళాలు అందించారు. శనివారం భీమవరంకు చెందిన మద్దాల సత్యనారాయణ, లక్ష్మి బ్రహ్మాజీ దంపతులు 250 గ్రాముల వెండిని విరాళంగా ఆలయ ఆలయ అభివృద్ధి కమిటీకి అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**చింతలపూడి, మే 17 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం చింతలపూడి ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండ్రు దేవా, గుమ్మిశెట్టి భారతీ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుందని తెలిపారు.అన్ని గ్రామాల్లో, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని సూచించారు. వేసవి కాలం ప్రజలు ఎండ తీవ్రతకు గురవకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి తీసుకురావాలని కోరారు. సూపరిండెంట్ డాక్టర్ ఏ. నారాయణరావు ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా క్లీన్ చేసి పారిశుధ్య కార్మికులకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియ జేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రసూల్, డాక్టర్ అజయ్, డాక్టర్ కాశీ, నర్సింగ్ సూపరిండెంట్ కృష్ణవేణి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ జైల్ తనిఖీ చేసిన జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు



**చింతలపూడి, 17 (తెలుగు రాష్ట్రం విలేకరి):** చింతలపూడి మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్. మధు బాబు శనివారం చింతలపూడి ఉప కారాగారాన్ని సందర్శించారు. నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్నవారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలు ముద్దాయిలకు అడిగి తెలుసుకున్నారు. జైలు ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయంపై ఆరా తీశారు. అందరూ బాధ్యతగా పని చేయాలని ఈ సందర్భంగా అన్నారు. వంటశాల స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకారగార పర్యవేక్షణ అధికారి కృపానందం, జైలు సిబ్బంది, ప్యానల్ లాయర్స్ టోకూరి. వెంకటేష్, పి ఎల్ వి, టీవీఎస్ రాజు పాల్గొన్నారు.

# అమర జవాన్లకు జోహార్లు అర్పించిన ఎమ్మెల్యే




**జగ్గయ్యపేట, మే 17 (తెలుగురాష్ట్రం విలేకరి):** ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో జాతీయ జెండాలను పట్టుకొని అమర జవాన్లుకు జోహార్లు తెలియజేస్తూ బోలో స్వతంత్ర భారత్ మాతాకీ జై అంటూ వందేమాతరం నినాదాలతో శనివారం నాడు జగ్గయ్యపేట పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తిరంగాయాత్ర ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తిని విజయ ఉద్దేశంతో చేపట్టిన యాత్రకు విశేషమైన స్పందన లభించింది. దేశభక్తి నినాదాలతో, కార్యకర్తల ఉత్సాహంతో యాత్ర సందడిగా సాగింది. తిరంగా యాత్ర అమరులకు ఘన నివాళి, ఆపరేషన్ సింధూర్ దేశ ప్రజలందరికీ గర్వకారణమైన విజయం. దేశ భద్రతను కాపాడేందుకు త్రివిధ దళాల సంకల్పన్ని ఈ ఆపరేషన్ పునరుథాటించింది ఈ అఖండ విజయానికి దేశం మొత్తం సెల్యూట్ చేస్తున్న%శీ%దున, ఆంధ్రప్రదేశ్ ప్రజలు సైతం మన సాయుధ దేశాలకు సమిష్టిగా కృతజ్ఞతాభినందలు తెలియజేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఆపరేషన్ సింధూర్ అఖండ విజయం సాధించడం వల్ల దేశ సాయుధ దశాల శౌర్యం, ధైర్యం మరియు త్యాగాలను గౌరవించడానికి తీరంగ యాత్ర ప్రజలు భాగస్వామ్యంతో చేపట్టే ఒక గొప్ప విజయ యాత్ర, ఈ యాత్ర రాజకీయాలకు పూర్తి అతీతమని, రాష్ట్ర పౌరులందరూ ఈ యాత్రలో భాగ్యస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాం చిన్నబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ నూకల కుమార్ రాజా, సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై లు రాజు, వెంకటేశ్వరరావు, సూర్య శ్రీనివాసస్, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ధూళిపాళ్ల లక్ష్మణరావు, కానూరి కిషోర్, బొల్లేపల్లి భోజరాజు కౌన్సిలర్స్ సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకటరావు, ఇర్రి నరసింహారావు, నకిరికంటి వెంకట్, కీసర రాంబాబు, మన్నె శ్రీనివాసరావు, మల్లెల కొండ, వేదులపురి సైదా, కాటగాని నరసింహారావు, రావూరి విశ్వనాథం, కారుపాటి డేవిడ్, రమణ, నాగరాజు, కృష్ణ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం



**జగ్గయ్యపేట, మే 17 (తెలుగురాష్ట్రం విలేకరి):** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛ్ ఆంధ్ర %-% స్వచ్ఛ్ దివస్ : బీట్ ద హీట్" కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ శుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలం. వేసవిలో నీటి తగ్గుదల, కాలుష్యం మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా, నీటిని వృథా చేయకుండా, చెత్తను సరైన రీతిలో పారేయాలి. 'స్వచ్ఛ్ ఆంధ్ర %-% స్వచ్ఛ్ దివస్' కార్యక్రమం ద్వారా అందరు ఈ విషయం తెలుసుకుని మన పిల్లలకు ఆరోగ్యమైన భవిష్యత్తును అందించేందుకు ఇది మొదటి అడుగు." అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, మన పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వేసవి కాలంలో నీటి కొరత, అధిక ఉష్ణోగ్రతల వల్ల కలిగే సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ సిబ్బంది, ప్రజలు, స్వచ్ఛంద వాలంటీర్లు అందరూ కలిసి నగరంలోని వివిధ ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. బస్టాండ్‌లు, కూడళ్ల వద్ద చల్లటి నీరు, మజ్జిగ పంపిణీ చేయడంతోపాటు పర్యావరణహిత చర్యల ప్రాధాన్యంపై మునిసిపల్ అధికారులు ప్రజలకు తెలియజేశారు. జగ్గయ్యపేట మునిసిపాలిటీ ప్రజల ఆరోగ్యాన్ని, శుభ్రతను, భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిఓ నెంబర్ 3 పునరుద్ధరణకై రిలే దీక్షలు




**చింతూరు, మే 17(తెలుగు రాష్ట్రం విలేకరి):** జి.ఓ. నెం. 3ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన సంఘాలు, ప్రత్యేకంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో చింతూరు డివిజన్ పరిధిలో నిరాహార దీక్ష చేపట్టారు. 2020లో సుప్రీంకోర్టు కొట్టివేసిన ఈ ఉత్తర్వు షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉన్న గిరిజన వర్గాలకు 100% రిజర్వేషన్లు కల్పించింది. ప్రధానంగా జీఓ నెం.3 పునరుద్ధరణ: షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉన్న గిరిజనలకు 100% రిజర్వేషన్లు కల్పించే నిబంధనను పునరుద్ధరించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గిరిజన హక్కుల పరిరక్షణ వారి సంఖ్యా బలాన్ని తగ్గించి "షెడ్యూలింగ్"కు దారితీసే అవకాశం ఉన్న జనాభా మార్పుల నేపథ్యంలో సంఘాలు తమ హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించుకోవాలని కోరుతున్నాయి.ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక గిరిజన వర్గాలకు 100% రిజర్వేషన్లు అమలు చేయడానికి వివిధ పద్ధతులను అన్వేషిస్తున్నట్లు ప్రకటించింది కానీ అమలు చేసేవరకు దీక్ష చెయ్యాలని గిరిజన సంఘాలు నేతలు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఆత్రం నవీన్, ఇలా చిన్నారెడ్డి, బీరబోయిన రామకృష్ణ, అక్కిపల్లి వీరయ్య అభిరామ్, లక్ష్మణ్ గంగూలీ పులి శేఖర్ పూజారి రాహుల్ ప్రవీణ్, సాగర్ దుర్గారావు అంజి అశోక్ వేణు పులి కన్నరావు తుర్రం తమయ్య మరియు ముకునూరు గ్రామస్తులు పాల్గొనారు.తదనంతరం ఐ. టి. డి.ఏ ప్రాజెక్టు అధికారి సందర్శించి, మా యొక్క డిమాండ్స్ ని ట్రైబల్ వెల్ఫేర్ వారికి డైరెక్ట్ గా తెలియజెస్తామన్నారు. కానీ మేము ఈ దీక్షను పూర్తి ఆదేశాలు వచ్చేవరకు కొనసాగిస్తామని తెలిపారు.

# లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ సార్వత్రిక సమ్మె జులై 9కి వాయిదా



**కాకినాడ, మే 17 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం 26,000 చెల్లించాలని, అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, ట్రాన్స్ పోర్ట్ కార్మికుల మెడపై ఉడితాడుగా మారిన మోటారు వాహనాల చట్టాన్ని రద్దుచేయాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం 600 చెల్లించాలని డిమాండ్లపై తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మే 20 నుండి జూలై 9 కి వాయిదా పడిందని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు అధ్యక్షతన కచేరిపేట సిఐటియు కార్యాలయంలో జరిగిన కేంద్ర కార్మిక సంఘాల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఎ.ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు అంజిబాబు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు రాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారత్ పాకిస్తాన్ మధ్య పెరిగిన ఘర్షణ వాతావరణం ఇంకా కొనసాగడం, పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలలో ప్రజలు సాధారణ స్థితికి ఇంకా చేరుకోకపోవడం కారణాలతో దేశవ్యాప్తంగా మే 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జూలై 9 నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాల సమావేశం ఢిల్లీలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కరోనా సమయంలో పార్లమెంటులో చర్చ లేకుండా, పార్లమెంటరీ కమిటీ సిఫారసులు లేకుండా బిజెపి ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా తీసుకొచ్చిన నాలుగు రెబల్ కోట్లు రద్దు చేసేంత వరకు పోరాడతామని తెలిపారు. మోడీ ప్రభుత్వానికి ఊడిగం చేసే కార్పొరేట్ల లాభాలు పెంచేందుకే భారత కార్మిక వర్గాన్ని బానిసలుగా మారుస్తున్నారని విమర్శించారు. బిజెపి బలహీనపడుతున్న ప్రతీసారి దేశవ్యాప్తంగా ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి అధికారంలో కొనసాగడానికి ఏమైనా చేస్తుందని గుర్తు చేశారు. 26 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను ఇప్పటివరకు ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. భారత విదేశాంగ విధానాన్ని అమెరికాకు తాకట్టు పెట్టి దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. మే 30 సమ్మె ఏర్పాట్లపై మరోసారి చర్చించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ , జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు టి. రాజా, గరగ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలలో ఓటీఎస్ అమలు చేయండి



**జీలుగుమిల్లి, మే17(తెలుగు రాష్ట్రం విలేకరి):** పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, అప్పుల్లో కూరుకు పోయామని, ప్రభుత్వం మానవత్వంతో స్పందించి సహకార సంఘాల్లో ఓటీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ మండలంలోని జీలుగుమిల్లి, దర్భ గూడెం, ములగలంపల్లి, బుట్టాయిగూడెం మండలంలోని గణపవరం రైతులు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ కు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శనివారం ఆయన ఇంటి వద్ద అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జాతీయ బ్యాంకులను వన్ టైం సెటిల్మెంట్ విధానాన్ని అమలు చేస్తుంటే సహకార సంఘాలు పంటలకు గిట్టుబాటు ధర దక్కగా అప్పులు ఊబిలో కొట్టు మాట్లాడుతున్న అన్నం పెట్టే రైతన్నలపై జాలి దయా కరుణ లేకుండా సహకార సంఘాలు అప్పులు చెల్లించాలని ఓత్తిడి చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చెల్లించలేని రైతులను వారి పరువు తీసే లాగా అప్పులు చెల్లించాలని, తనకా పెట్టిన భూములు ఏదో అయిపోతున్నాయని, మైకుల ద్వారా ప్రచారం చేయడం అన్యాయం అన్నారు. ఇలా రైతులను అల్లరి చేయడం సొసైటీ బైలాలో ఎక్కడ ఉందని? ప్రశ్నించారు. సొసైటీలో తీసుకున్న అప్పులకు అసలుకు బదులు రెట్టింపు వడ్డీలు కట్టాల్సి వస్తుందని రైతులు తెలిపారు. గతలో వైయస్సార్ రుణమాఫీ చేశారని, ఇది ఇలా ఉంటే జీలుగుమిల్లి సొసైటీలో మాముళ్లు ఇస్తేనే గాని రుణాలు మంజూరు కావని, ఇక్కడ పనిచేసే అధికారి పై ఏసీబీ విచారణ చేపట్టాలని రైతు యాండ్ర రాజేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీలో సొసైటీ-రైతాంగ అప్పులు, సమస్యలపై జిల్లా కలెక్టర్ కు, ఎమ్మెల్యే బాలరాజుకు, జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వినతి పత్రాలు అందజేయన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుల రాయి సుబ్బారావు, గన్నిన సూర్యచంద్రరావు, కొప్పుల సుబ్బారావు, పేరాబత్తుల లక్ష్మీనారాయణ, కొప్పుల శ్రీను, కొల్లూరి పద్మనాభం,తూంపాటి దుర్గారావు, గద్దె దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# మద్ది ఆంజనేయస్వామి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



**జంగారెడ్డిగూడెం, మే 17(తెలుగురాష్ట్రం విలేకరి):** జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో మద్ది ఆంజనేయ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సత్తి సుబ్బారెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, అభిషేక సేవలో పాల్గొన్నారు.తొలుత వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారిని అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి వారి ప్రత్యేక పూజ ఏర్పాట్లు చేశారు. అనంతరం న్యాయమూర్తి దంపతులు స్వామివారి అభిషేక సేవలో పాల్గొన్నారు. వారికి కార్య నిర్వహణ అధికారిని స్వామివారి చిత్రపటం శాస వస్త్రము, ప్రసాదములు అందజేశారు. అర్చకులు వేద పండితులు వేదాచెర్వచనం చేశారు. వారి వెంట జంగారెడ్డిగూడెం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సిహెచ్ కిషోర్ కుమార్, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే ఎస్ ఆర్ తేజస్వి, భీమడోలు మెజిస్ట్రేట్ ప్రియదర్శిని, స్థానిక ఆర్టీవో శ్రీమతి రమణ, జంగారెడ్డిగూడెం తాసిల్దార్, డీఎస్పీ, లక్కవరం ఎస్సై పాల్గొన్నారు.ఈరోజు హనుమాన్ చాలీసా పారాయణం ముసునూరు మండలం చెక్కపల్లి కి చెందిన శ్రీనివాస భజన మండలి, కృష్ణాజిల్లా కోడూరు మండలం, జరుగు వారి పాలెం పాలెమునకు చెందిన శ్రీనివాస భక్త సమాజం వారు నిర్వహించారని ఆలయ కార్య నిర్వహణ అధికారిని ఆర్ వి చందన తెలియజేశారు.

# బొజ్జిరెడ్డికి పదవి నిజాయితీకి పట్టం

## -జనసేన అధ్యక్షులు ములకాల సాయికృష్ణ



**వి.ఆర్.పురం, మే17(తెలుగు రాష్ట్రం విలేకరి):** గత 20 సంవత్సరాలు భారతీయ జనతా పార్టీకి చోళ్ల బొజ్జి రెడ్డి ఎన్నో సేవలు అందించారని, అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్.టి కమీషన్ చైర్మన్ గా పట్టం కట్టారని జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ అన్నారు. చోల్ల బొజ్జీరెడ్డిని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పార్టీ కోసం ఉపాధ్యాయ వృత్తిని వదిలి భారతీయ జనతా పార్టీ కోసం ఏజెన్సీ ప్రాంతంలో వ్యయ ప్రయాసలుకోర్చి పని చేశారని గుర్తు చేశారు. ఆస్తులు లేవు, అతి సాధారణమైన జీవితం, పార్టీ కమిట్మెంట్లో అద్భుత ప్రతిభ, పార్టీ నిర్మాణం కోసం నిరంతరాయంగా సేవలు, పార్టీ దృష్టిలో మచ్చలేని నాయకుడిగా మంచి పేరు ప్రతిష్టలు, ఆవిధంగా రాష్ట్ర ఎస్.టి ఛైర్మెన్ పదవి వరించిదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉద్వేగానికి గురైన రోహిత్ శర్మ కుటుంబ సభ్యులు



**ముంబయిలోని వాంఖడే స్టేడియంలో రోహిత్ శర్మ స్టాండ్ ఆవిష్కరణ ముంబయి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా హిట్‌మ్యాన్ కుటుంబ సభ్యులు ఉద్వేగానికి గురయ్యారు. తడి నిండిన కళ్లతో కనిపించారు. రోహిత్ శర్మ సైతం వేదిక మీద మాట్లాడేటప్పుడు కొన్ని క్షణాలపాటు నీళ్లు నిండిన కళ్లతో కనిపించాడు. తన తల్లిందండ్రులు, భార్య, సోదరుడికి కృతజ్ఞతలు తెలిపాడు.**

'ఈ రోజు ఇక్కడ నా కుటుంబమైన తల్లిదండ్రులు, భార్య, సోదరుడు ఉండటం నాకు మరింత ప్రత్యేకంగా ఉంది. వారు నా కోసం చేసిన త్యాగాలకు నా కృతజ్ఞతలు. ఈరోజు జరుగుతున్న దాన్ని నేను ఎప్పుడూ ఊహించలేదు. చిన్నప్పుడు నేను ముంబయి, టీమ్ఇండియా తరఫున ఆడాలని కలలు కన్నాను. నేడు గొప్ప క్రికెటర్ల జాబితాలో నా పేరు ఉందంటే ఆ ఆనందం మాటల్లో చెప్పలేను. నేను ఇంకా ఆడుతుండటం నాకు మరింత ప్రత్యేకంగా ఉంది. రెండు ఫార్మాట్ల నుంచి మాత్రమే రిటైర్ అయ్యాను. ఇంకా ఒక ఫార్మాట్‌లో ఆడుతున్నాను. వాంఖడే ఒక అద్భుతమైన స్టేడియం. నాకు దీంతో ఎంతో అనుబంధం ఉంది' అని రోహిత్ శర్మ అన్నాడు. భారత మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు శరద్ పవార్‌కు హిట్‌మ్యాన్ కృతజ్ఞతలు తెలిపాడు. అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో కలిసి రోహిత్ శర్మ స్టాండ్‌ను హిట్‌మ్యాన్ తల్లిదండ్రులు ఆవిష్కరించారు.

# నీరజ్ చోప్రాకు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు

**భారత్ జావెలిన్‌త్రో హీరో నీరజ్‌చోప్రా తన కెరీర్లో తొలిసారిగా 90 మీటర్ల మార్కును అందుకున్నాడు. శుక్రవారం దోహా డైమండ్ లీగ్ జావెలిన్ త్రో పోటీల్లో నీరజ్.. బల్లేన్ని 90.23 మీటర్ల దూరం విసిరి తన వ్యక్తిగత రికార్డును మెరుగుపరుచుకున్నాడు. అయితే అతడు రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. జర్మనీ క్రీడాకారుడు జులియన్ వెబర్ తన చివరి ప్రయత్నంలో 91.06 మీటర్ల ప్రదర్శన చేయడమే దీనికి కారణం.**




నీరజ్ గత ఉత్తమ ప్రదర్శన 89.94 మీటర్లు. 2020 ఒలింపిక్స్‌లో 87.58 మీటర్ల ప్రదర్శనతో స్వర్ణం గెలిచి సంచలనం సృష్టించాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో 87.58 మీటర్లతో రజతం నెగ్గాడు. 2023లో 88.17 మీటర్ల ప్రదర్శనతో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో విజేతగా నిలిచాడు. తాజాగా దోహా డైమండ్ లీగ్‌లో విజేతగా నిలవకపోయినా 90 మీటర్ల మార్కును అందుకోవడంతో నీరజ్‌కు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ సైతం నీరజ్‌ను అభినందించారు.

'అద్భుతమైన ఫీట్! దోహా డైమండ్ లీగ్ 2025లో 90 మీటర్ల మార్కును అధిగమించి తన వ్యక్తిగత అత్యుత్తమ త్రోను సాధించినందుకు నీరజ్ చోప్రాకు అభినందనలు. ఇది అతని అవిశ్రాంత అంకితభావం, క్రమశిక్షణ ఫలితం. ఈ ప్రదర్శనతో భారతదేశం గర్విస్తోంది' అని

# కెప్టెన్సీ ఎంపిక చిక్కుముళ్ల వేళ గంభీర్‌తో గిల్ సుదీర్ఘ భేటీ !

**ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎన్నిక విషయమై బీసీసీఐ, సెలక్షన్ కమిటీ తీవ్ర కసరత్తులు చేస్తోంది. కెప్టెన్ రేసులో ముందు వరుసలో ఉన్న గిల్.. ఇలాంటి సమయంలో గౌతమ్ గంభీర్‌తో ఓ నాలుగైదు గంటల పాటు భేటీ అయ్యాడని తెలుస్తోంది. అలాగే బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ కూడా మే 6న వాంఖడే స్టేడియంలో గిల్‌తో మాట్లాడాడు. నూతన టెస్ట్ కెప్టెన్ ఎంపిక జరగాల్సిఉన్న వేళ ఈ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.**



రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌కు మే 7న వీడ్కోలు పలికాడు. ఈనేపథ్యంలో తదుపరి కెప్టెన్ రేసులో ఉన్నారని శుభ్‌మన్‌గిల్, జస్ప్రీత్ బుమ్రా, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. జూన్ 20న ప్రారంభం కానున్న ఇంగ్లండ్ టూర్‌తో భారత టెస్టు జట్టు నూతన సారథి ప్రయాణం ప్రారంభం కానుంది. అయినప్పటికీ ఇప్పటివరకైతే అధికారికంగా ఎవరి పేరూ ఖరారు కాలేదు.

ఇంకా కెప్టెన్ ఎంపిక చిక్కుముళ్లు వీడనివేళ శుభ్‌మన్ గిల్.. టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్‌ను ఢిల్లీలోని అతడి నివాసంలో కలిసినట్లు సమాచారం. ఈసందర్భంగా అతడు నాలుగైదు గంటల పాటు గంభీర్‌తో మాట్లాడినట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ తన రిటైర్‌మెంట్ ప్రకటించడానికి ఒకరోజు ముందు బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మే 6న ఐపీఎల్ మ్యాచ్ అనంతరం వాంఖడే స్టేడియంలో గిల్‌తో ముచ్చటించాడు. ఈ సంఘటనలూ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ఇప్పటివరకున్న సమాచారం మేరకు బీసీసీఐ.. శుభ్‌మన్ గిల్‌ను టీమ్ఇండియా భవిష్యత్తు కెప్టెన్‌గా చూస్తోంది. ఈ ఐపీఎల్‌లో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉన్న గుజరాత్ టైటాన్స్‌ను కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ అద్భుతంగా ముందుకు నడిపిస్తున్నాడు. బ్యాటర్‌గానూ రాణిస్తున్నాడు. ఈనేపథ్యంలో బీసీసీఐ అధికారులు గిల్ మీద సానుకూల దృక్పథంతో ఉన్నట్లు సమాచారం.

కొందరు టీమ్ఇండియా మాజీ దిగ్గజాలు మాత్రం బుమ్రా వైపు మొగ్గు చూపుతున్నారు. రవిచంద్రన్ అశ్విన్ అనూహ్యంగా సీనియర్ ప్లేయరైన రవీంద్ర జడేజాను కెప్టెన్‌గా చేస్తే బాగుంటుందనే అభిప్రాయమూ వ్యక్తంచేశాడు. ఏది ఏమైనప్పటికీ టీమ్ఇండియా నూతన టెస్ట్ కెప్టెన్ ఎవరనే విషయంలో ఉత్కంఠ ఇంకొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉంది. అధికారికంగా బీసీసీఐ ఈ విషయాన్ని ఎప్పుడు ప్రకటిస్తుందా.. అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఐపీఎల్ పునఃప్రారంభానికి పొంచి ఉన్న వాన ముప్పు!



**భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ వాయిదా పడిన విషయం తెలిసిందే. పఠాన్ కోట్, జమ్ములో పాకిస్థాన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో... మే8న ధర్మశాలలో ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌ను మధ్యలోనే ఆపేశారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో.. తొమ్మిది రోజుల అనంతరం ఇండియన్ ప్రీమియర్ లీగ్ పునఃప్రారంభం కానుంది. రాత్రి 7:30లకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ, కోల్‌కతా నైట్‌రైడర్స్ తలపడనున్నాయి.**

అయితే ఈ మ్యాచ్‌కు వరుణుడి నుంచి ముప్పు పొంచి ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. వర్షం కారణంగా ఆట మొత్తం తుడిచిపెట్టుకునిపోయే ప్రమాదమూ ఉన్నట్లు తెలుస్తోంది. చిన్నస్వామి స్టేడియంలో అత్యుత్తమ డ్రైనేజీ వ్యవస్థ ఉండటం కాస్త ఊరట కలిగించే అంశం.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పటి వరకు తాను ఆడిన 11 మ్యాచుల్లో 8 విజయాలు సాధించింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ 12 మ్యాచుల్లో అయిదింట్లో విజయం సాధించి, ఆరో స్థానంలో ఉంది.

# ఇది 'ఇండియన్' ప్రీమియర్ లీగ్: శ్రేయస్ అయ్యర్



**భారత్, పాకిస్థాన్ సరిహద్దుల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ వాయిదా పడిన విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో తిరిగి ఈ రోజు నుంచి ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. అయినప్పటికీ ఆయా జట్ల తరఫున విదేశీ ఆటగాళ్లలో తిరిగి ఎంతమంది ఆడుతున్నారనే విషయంలో ఇంకా సందిగ్ధతే కొనసాగుతోంది. ముఖ్యంగా జూన్ 11 నుంచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ జరగనున్న నేపథ్యంలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా ఆటగాళ్లు.. పునఃప్రారంభం కానున్న ఐపీఎల్‌లో పాల్గొనే విషయంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**

ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ టీమ్ తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేసింది. దీని ద్వారా పంజాబ్ కెప్టెన్ విదేశీ ఆటగాళ్లనుద్దేశించి ఒక చక్కటి సందేశం ఇచ్చాడు. మొదట ఆ వీడియోలో ఇద్దరు వ్యక్తులు జోస్ ఇంగ్లిస్, మార్కస్ స్టొయినిస్, జోష్ హేజిల్‌వుడ్, మార్కో ఎన్‌సన్ ఐపీఎల్‌కు తిరిగి వస్తున్నారా? లేదా? అని చర్చించుకుంటారు. అప్పుడు శ్రేయస్ అయ్యర్ వచ్చి.. "మీరు చెబుతున్న వాళ్లంతా నిజంగా ప్రతిభ ఉన్న క్రీడాకారులే. కానీ ఇది 'ఇండియన్' ప్రీమియర్ లీగ్" అని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోతాడు. విదేశీ ఆటగాళ్లు వచ్చినా.. రాకున్నా.. ఐపీఎల్ ఆగదు అనే ఉద్దేశంతో శ్రేయస్ ఇలా అన్నాడు.

దక్షిణాఫ్రికాకు చెందిన ట్రిస్టన్ స్టబ్స్ (ఢిల్లీక్యాపిటల్స్), వియాన్ ముల్డర్ (సన్‌రైజర్స్ హైదరాబాద్), కగిసో రబాడా (గుజరాత్ టైటాన్స్), కోర్బిన్ బాష్, రికెల్టన్ (ముంబయి ఇండియన్స్), మార్కో ఎన్సన్ (పంజాబ్ కింగ్స్), లుంగి ఎంగిడి (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), ఐడెన్ మార్‌క్రమ్ (లఖ్‌నవూ సూపర్ జెయింట్స్) గైర్హాజరీతో ప్లేఆఫ్స్ రేసులో ఉన్న

# నేనుంటే రోహిత్‌ను ఆడించేవాడిని



తాను భారత జట్టు కోచ్‌గా ఉండుంటే బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో చివరిదైన సిడ్నీ టెస్టులో కెప్టెన్ రోహిత్‌శర్మను తుది జట్టులో ఆడించేవాడినని రవిశాస్త్రి అన్నాడు. ఐపీఎల్-18 సందర్భంగా అతడితో ఇదే ఈ విషయాన్ని చెప్పినట్లు తెలిపాడు. "ఈ ఐపీఎల్‌లో ముంబయిలో ఒక మ్యాచ్ సందర్భంగా రోహిత్‌తో మాట్లాడా. ఆస్ట్రేలియా పర్యటనలో నేనే కోచ్‌గా ఉండుంటే ఆ సిరీస్‌లో చివరిదైన సిడ్నీ టెస్టులో నిన్ను కచ్చితంగా ఆడించేవాడినని చెప్పా. ఎందుకంటే అప్పటికి సిరీస్ ఇంకా అయిపోలేదు. అయిదు టెస్టుల సిరీస్‌లో భారత్ 1-2తో వెనకబడి ఉన్నా కూడా.. ఒక కెప్టెన్‌గా ఆ పరిస్థితిలో జట్టును వదలకూడదు. అతడు ఎలాంటి ఫామ్‌లో ఉన్నా.. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న సిడ్నీ పిచ్‌పై ఆరంభంలోనే వేగంగా 35-40 పరుగులు చేస్తే పరిస్థితి వేరేలా ఉండేది" అని శాస్త్రి చెప్పాడు. వరుస వైఫల్యాల కారణంగా రోహిత్.. సిడ్నీలో జరిగిన అయిదో టెస్టు నుంచి తప్పుకున్నాడు. ఈ సిరీస్‌లో భారత్ 1-3తో ఓటమి పాలైంది. ఇటీవలే రోహిత్‌తో పాటు విరాట్ కోహ్లి టెస్టులకు రిటైర్‌మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

8
అమలాపురం
మే 18, ఆదివారం 2025

CINIMA NEWS
https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక

# నా స్కూల్ రోజులు గుర్తుకొచ్చాయి: సమంత



టాలీవుడ్ హీరోయిన్ సమంత శుభం మూవీతో నిర్మాతగా ఎంట్రీ ఇచ్చింది. గత వారం విడుదలైన శుభం సినిమాకు ఓ మోస్తరుగా కలెక్షన్లు వచ్చాయి. పెట్టిన బడ్జెట్ అయితే రిలీజ్‌కు ముందే వచ్చేసిందని సమాచారం. శాటిలైట్, డిజిటల్ రైట్స్ ద్వారా ఆల్రెడీ సమంతకు లాభాలు వచ్చాయని అంటున్నారు. ఇక థియేటర్లో వచ్చిందంతా కూడా లాభాలు అనే చెప్పుకోవచ్చు. శుభం చిత్రానికి థియేటర్లో పది కోట్ల లోపే గ్రాస్ వచ్చినట్టుగా సమాచారం. అలా శుభం మూవీకి జరిగిన బిజినెస్‌కు, వచ్చిన కలెక్షన్లకు లెక్కలు సరిపోయినట్టుగా తెలుస్తోంది. శుక్రవారం నాడు శుభం మూవీ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమంత చాలా ఎమోషనల్ అయింది. డైరెక్టర్ స్పీచ్‌కు కంటతడి పెట్టింది. తన టీం మెంబర్లను ప్రేమగా హత్తుకుంది. ఇక సక్సెస్ సెలెబ్రేషన్స్‌లో భాగంగా సమంత మాట్లాడుతూ'నిర్మాతలు వరుసగా ఎందుకు సినిమాలు చేస్తారో ఇప్పుడర్థమైంది. ప్రేక్షకుల్ని నవ్వించాలన్నదే వారి లక్ష్యం. ఈ సినిమా షుటింగ్ టైంలో నాకు స్కూల్ రోజుల్లోని వేసవి సెలవులు గుర్తుకొచ్చాయి. మాకు ఎలాగైనా సినిమా చూపించాలని అమ్మ తపన పడేది. థియేటర్‌లో సినిమా చూస్తూ అన్నయ్యతో గొడవపడటం, సినిమా గురించి అదే పనిగా చర్చించుకోవడం,ఇలాంటి జ్ఞాపకాలను ప్రేక్షకులకు అందించాలనే సంకల్పంతోనే నిర్మాణ సంస్థను స్థాపించాను' అని చెప్పింది అగ్ర కథానాయిక సమంత. ఈ సినిమాను కుటుంబ సమేతంగా చూడాలని ఆమె కోరారు. సమంత మాట్లాడుతూ సినిమా విడుదలకు మూడు రోజుల ముందు వరకు చిత్ర బృందం సరిగా నిద్ర కూడా పోలేదని, అది వారి కష్టాన్ని గుర్తు చేస్తోందని ఆమె అన్నారు. నటిగా తాను ఎన్నో విజయాలు చూశానని, కానీ నిర్మాతగా రాణించడం చాలా కష్టమని ఆమె అభిప్రాయపడ్డారు. సక్సెస్ సెలెబ్రేషన్స్‌లో భాగంగా సమంత మాట్లాడుతూ సురేష్ బాబు గురించి చాలా గొప్పగా చెప్పింది. సురేష్ బాబు ఎప్పుడూ తన ఫ్యామిలీ మెంబర్ అని చెప్పుకొచ్చింది. నాకు ఏ సమస్య వచ్చినా, ఏం జరిగినా వెళ్లి కలిసే మొదటి వ్యక్తుల్లో ఆయనే ఉంటారు అని సమంత తెలిపింది. సురేష్ బాబుకి ఓ కథ చెప్పి ఒప్పించడం ఎంత కష్టమో అందరికీ తెలుసునని, కానీ తాను మాత్రం వెళ్లి శుభం గురించి చెప్పడంతో ఇంకో మాట కూడా అడగలేదని, చేసేద్దామని సపోర్ట్ చేశారట. అలా తనకు సపోర్ట్‌గా నిలిచిన సురేష్ బాబుకి సమంత థాంక్స్ చెప్పింది. ఇక సురేష్ ప్రొడక్షన్స్‌లో సమంత గతంలో ఓ బేబీ అనే సినిమా చేసిన సంగతి తెలిసిందే.

# తిరంగా ర్యాలీలో అందరి దృష్టి పవన్ కళ్యాణ్‌పైనే.. ఆయన చేతిపై ఉన్న టాటూ ఏంటి?



పహల్గాంలో ఉగ్రవాదులు సృష్టించిన అరాచకానికి భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టగా, ఇది విజయవంతమైన నేపథ్యంలో విజయవాడ నగరం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ జరగగా, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ భారీ ప్రదర్శన కన్నుల పండువగా సాగింది. అయితే ఇక్కడ అందరి దృష్టి పవన్ కళ్యాణ్ చేతిపైనే ఉంది. అందుకు కారణం పవన్ ఎప్పుడు పట్టబొట్టు పొడిపించుకుంది లేదు. ఆ మధ్య పవన్ చేతిపై త్రిశూలం టాటూ కనిపించింది. త్రిశూలం ఎందుకు వేసుకొన్నారనే విషయం అభిమానుల్లో మరింత ఆసక్తిని రేపింది. కాస్త ఆరా తీస్తే ఆ టాటూ హరిహర వీరమల్లు కోసం వేసుకున్నారని తెలిసింది. ఇక తిరంగా ర్యాలీలో పాల్గొన్న పవన్ చేతిపై కొత్త పచ్చబొట్టు కనిపించింది. ఆయన చేతిపై ఉన్న టాటూ స్పెషల్ అట్రాక్షన్ గా అందరి దృష్టిని ఆకర్శించింది. దీనిపై అనేక ఊహగానాలు వెలువడ్డాయి. ఆ టాటూ వెనుక ఉన్న సీక్రెట్ ఏంటని.. ఆ టాటూకి అర్థం ఏంటని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు. ఓజీ సినిమా కోసమే పవన్ కళ్యాణ్ ఆ టాటూ వేయించుకున్నారని , టాటూ మీనింగ్ కూడా ఓజీనే అని అంటున్నారు. కొద్ది రోజులుగా ఓజీ సినిమా షుటింగ్‌తో పవన్ బిజీగా ఉండగా, తిరంగా ర్యాలీ కోసం సెట్ నుండి డైరెక్ట్‌గా వచ్చేశారని తెలుస్తుంది. పవన్ కళ్యాణ్- సుజీత్ కాంబోలో వస్తున్న ఓజీ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతోంది. ఈ చిత్రంపై అంచనాలు భారీ స్థాయిలో ఏర్పడ్డాయి. పవర్‌ఫుల్ యాక్షన్‌తో రాబోతున్న ' సినిమాను ఆర్ఆర్ఆర్ ప్రొడ్యూసర్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్ థమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. చిత్రంలో పవన్ కళ్యాణ్ కి జోడీగా ప్రియాంక మోహన్ నటిస్తోంది. అలాగే, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శ్రీయా రెడ్డి సహా ఎంతో మంది కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# 'పూరి-సేతుపతి' ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్






సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నిహారిక ఎన్ఎమ్ క్రేజీ పాన్ ఇండియా సినిమాలో నటించే అవకాశం దక్కించుకున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో తమిళ స్టార్ విజయ్ సేతుపతికి జోడీగా ఆమె కనిపించనుందని సమాచారం. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. కానీ, నిహారిక ఎన్ఎమ్ ఇటీవలే తమిళంలో 'పెరుసు' సినిమాతో నటిగా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పుడు పూరి జగన్నాథ్ మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌లో ఆమెకు కీలక పాత్రలో అవకాశం వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. నిహారిక ఎన్ఎమ్ సోషల్ మీడియాలో తన కంటెంట్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు భారీ సంఖ్యలో ఫాలోవర్స్ ఉన్నారు. ఇప్పుడు ఆమె పాన్ ఇండియా సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనుందనే వార్తలతో అభిమానులు, సినీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది ఆమె నటిగా కెరీర్‌లో మరో ముఖ్యమైన అడుగు కానుంది. పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జూన్ 2025 నుంచి సినిమా షుటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. ఈ సినిమాలో టబు, కన్నడ నటుడు దునియా విజయ్ కూడా ముఖ్య పాత్రల్లో నటించనున్నట్లు సమాచారం.

# రిటైర్మెంట్ రూమర్స్‌కు చెక్ పెట్టిన అజిత్ కుమార్.. నవంబర్‌లో కొత్త సినిమా షురూ.!



తమిళ సూపర్‌స్టార్ అజిత్ కుమార్ తన తర్వాతి సినిమాను అధికారికంగా ప్రకటించారు. సినిమాల నుంచి ఆయన తప్పుకోనున్నారంటూ వచ్చిన వార్తలను ఖండిస్తూ, ఈ ఏడాది నవంబర్ నెలలో తన కొత్త సినిమా షుటింగ్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో ఆయన అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. కొద్ది రోజులుగా అజిత్ కుమార్ సినిమాలకు గుడ్‌బై చెప్పనున్నారనే వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. అయితే, ఆ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతూ ఆయన తన తర్వాతి ప్రాజెక్ట్‌పై క్లారిటీ ఇచ్చారు. ఏకే 64గా రానున్న ఈ ప్రాజెక్ట్ నవంబర్‌లో ప్రారంభంకానున్నట్లు సమాచారం. మరోవైపు తనకు రేసింగ్, సినిమాలు రెండు ఇష్టమేనని.. కానీ రెండు ఒకేసారి చేయడం వలన రెండింటికీ సరైన న్యాయం చేయలేకపోతున్నానని తెలిపాడు. ఈ సందర్భంగా తాను, రేసింగ్ సీజన్ ఉన్నప్పుడు సినిమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని వెల్లడించారు. ఇటీవల గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు అజిత్. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం రూ.200 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.

# బర్త్‌డే అప్‌డేట్ లేనట్లే.. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమాపై నిర్మాణ సంస్థ క్లారిటీ






యంగ్ టైగర్ ఎన్టీఆర్ మరో రెండు రోజుల్లో తన పుట్టినరోజు జరుపుకోబోతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన అభిమానులతో పాటు సినీ లవర్స్.. అతడి సినిమాల అప్‌డేట్‌ల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే తారక్ నటిస్తున్న బాలీవుడ్ చిత్రం వార్ 2 నుంచి బర్త్‌డే నాడు స్పెషల్ అప్‌డేట్ ఉండబోతుందని అటు హృతిక్ రోషన్‌తో పాటు ఇటు చిత్రనిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిలిమ్స్ ఇప్పటికే ప్రకటించాయి. అయితే వార్ 2తో పాటు తారక్ ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ అనే సినిమాకు సంబంధించి కూడా అప్‌డేట్ వస్తుందని అందరూ ఊహించారు. కానీ తారక్ బర్త్‌డే నాడు డ్రాగన్ నుంచి ఎటువంటి అప్‌డేట్ ఉండదని మైత్రీ మూవీ మేకర్స్ తాజాగా ప్రకటించింది. "ఇది పూర్తిగా 'వార్ 2' సమయం.. మేం ఈ సినిమాను గౌరవిస్తున్నాం. మన మారణహోమాన్ని ప్రారంభించే ముందు.. దీన్ని సెలబ్రేట్ చేసుకుందాం. మన మాస్ మిస్సైల్‌ను సరైన సమయంలో విడుదల చేద్దాం. ఈ పుట్టినరోజును 'వార్ 2'తో చేసుకోండి" అంటూ అభిమానులను ఉద్దేశించి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ ద్వారా మైత్రీ మూవీ మేకర్స్.. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమాకు సంబంధించిన ఎలాంటి అప్‌డేట్ కూడా ఈ సమయంలో ఉండదని స్పష్టం చేసింది. 'వార్ 2' విడుదల సమయంలో దానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, తమ సినిమాకు సంబంధించిన మాస్ అప్‌డేట్‌ను సరైన సమయం వచ్చినప్పుడు అందిస్తామని పరోక్షంగా తెలిపింది. కాగా, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ప్రశాంత్ నీల్ సినిమా నుంచి ఏదైనా ప్రత్యేకమైన ప్రకటన వస్తుందని ఆశించారు. అయితే, నిర్మాణ సంస్థ తాజా పోస్ట్‌తో ఆ ఆశలు నెరవేరనట్టే కనిపిస్తోంది. దీంతో ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమా అప్‌డేట్ కోసం మరికొంత కాలం వేచి చూడక తప్పని పరిస్థితి నెలకొంది.

# అఫీషియల్.. చిరు / అనిల్ రావిపూడి సినిమాలో హీరోయిన్‌గా నయనతార



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. అనిల్ రావిపూడి సినిమాలో హీరోయిన్‌గా నయనతార టాలీవుడ్ అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. గత ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజమైన పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షుటింగ్‌కు సంబంధించి తాజాగా ఒక అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కథానాయికగా తమిళ లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించబోతుంది. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియోను పంచుకుంది చిత్రబృందం. హలో మాస్టర్ కెమెరా కొంచెం రైట్ టర్న్ ఇచ్చుకొండి. సంక్రాంతికి రఫ్ఫాడించేద్దాం అంటూ వీడియోను విడుదల చేసింది. ఈ సినిమా షుటింగ్‌ను మే 22 నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' సినిమా షుటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు. అలాగే అనిల్ రావిపూడి ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్‌ను వైజాగ్‌లో రాస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో చిరంజీవి నయనతారతో పాటు, క్యాథరీన్ థెరిసా నటించనున్నారని సమాచారం. అలాగే, సీనియర్ నటుడు వెంకటేష్ ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339